నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 3, ఫిబ్రవరి 2024 16 పేజీలు



# చైర్మన్ పలితంపై హైకోర్టు స్టే

- రాయినిగూడెం పిఏసిఎస్ చైర్మన్ అవిశ్వాసంపై హైడ్రామా
- వైస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం


16లో...





# పుట్టగొడుగుల్లా చిట్‌ఫండ్‌లు





- రిజిస్టర్డ్ కంపెనీల పేరుతో దందా
- లెక్కకు మించి చిట్స్ నిర్వహణ
- చోద్యం చూస్తున్న యంత్రాంగం

నల్లగొండ, ప్రభాతవార్త : నల్లగొండ జిల్లాలో చిట్‌ఫండ్ కంపెనీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. రిజిస్టర్డ్ కంపెనీల పేరు చెప్పి దందా చేస్తున్నాయి. మంచి జీతం, కమిషన్ పేరుతో నిరుద్యోగులను ఏజెంట్లుగా చేర్చుకొని, వారికి టార్గెట్లు ఇచ్చి దందా సాగిస్తున్నాయి. చిట్స్ డబ్బుల వసూలు కోసం ఒత్తిడి తెచ్చే యజమాన్యాలు... చిట్టీ తీసుకున్న వ్యక్తికి డబ్బులు చెల్లించే విషయంలో మాత్రం చుక్కలు చూపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించ చిట్స్ గ్రూపులకు నడుపుతున్న అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. జిల్లాలో చిట్‌ఫండ్ దందా జోరుగా సాగుతోంది. ఇటీవలి కాలంలో చిట్‌ఫండ్ సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఆయా సంస్థల నిర్వామకులు నిబంధనలకు విరుద్ధంగా బ్రాంచీలను కూడా తెరుస్తున్నారు. పరిమితికి మించి చిట్స్ గ్రూపులను నడుపుతున్నారు. తమకు అత్యవసరంలో డబ్బులు అందుతాయనే ఉద్దేశంతో ప్రజలు ఆ కంపెనీలను ఆశ్రయిస్తుంటారు. అలాగే డబ్బులు పొదుపు చేయడానికి కూడా చిట్స్ ఉపయోగపడుతాయనే నమ్మకం ఉంటుంది.

2వ పేజీలో...



# కొత్త తరహాలో మత్తుకు చిత్తవుతున్న యువత

జిల్లా ఎస్పీ చందనాదీప్తి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మికంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గంజాయి,మాదకద్రవ్యాల మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి నిరంతర నిఘాలో భాగంగా శుక్రవారం రోజు నమ్మదగిన సమాచారంమేరకు 1టౌన్ పోలీసులు,టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా తెల్లవారుజామున, ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా స్పాస్మో ప్రాక్సివోన్ ప్లస్, అల్ట్రాకింగ్ మరియు ట్రామాడెక్స్ ఇంజెక్షన్లు కలిగివున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు జబీయుల్లా, ఎండీ సల్మాన్‌లు ఈ మాత్రలను ఇంజక్షన్‌లు అలవాటుగా గత 3 సంవత్సరాల నుండి, మత్తు అనుభూతిని పొందడానికి రోజుకు కొన్ని ఎక్కువ మోతాదులో సేవిస్తున్నామని, 2వ పేజీలో...

# జిల్లాలో 236 మంది ప్రత్యేక అధికారులు

పనితీరును పరిశీలించనున్న జిల్లా ప్రత్యేక అధికారులు

తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత

ప్రభాతవార్త సూర్యాపేట : సర్పంచుల పదవీకాలం ముగియడంతో జిల్లాలో ప్రత్యేక అధికారులను నియమించారు. శుక్రవారం జిల్లాలోని 475 గ్రామాలలో ప్రత్యేక అధికారులు బాధ్యతలను చేపట్టారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారులు బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో 236 మంది ప్రత్యేక అధికారులను నియ మించారు. పదవీకాలం ముగిసిన సర్పంచుల నుండి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. తహసిల్దార్లు, ఎంపిడివోలు, ఈవోపిఆర్‌డిలు, అటవీశాఖ ఎస్ఆర్‌వోలు, సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్లు, పశుసంవర్ధకశాఖ వైద్యాధికారులు, ఎంఈవోలు, వ్యవసాయశాఖ అధికారులు, ఉద్యానవనశాఖ అధికారులు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు తదితరులు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలను చేపట్టి సర్పంచ్‌లు నుండి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

2వ పేజీలో...



# పిడిఎస్ బియ్యం బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు

16లో...

అదనపు కలెక్టర్ (రెవెన్యూ)జె.శ్రీనివాస్

# జిల్లాలో 236 మంది ప్రత్యేక అధికారులు



మొదటి పేజీ తరువాయి

2, 3 గ్రామపంచాయితీలను కలిపి ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. ముందుగా అనుకున్నట్లుగానే ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. 2018 నూతన పంచాయితీరాజ్ చట్టానికి అనుగుణంగా ప్రత్యేక అధికారుల నియామకానికి వీలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తిరిగి గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగేంతవరకు వీరి ఆధ్వర్యంలోనే పరిపాలన కొనసాగనుంది. స్పెషల్ ఆఫీసర్లు, గతంలో పాలకవర్గాలు నిర్వహించిన పనులన్నీ పూర్తి బాధ్యతతో అమలు చేయాల్సి ఉంటుంది. నిధులు దుర్వినియోగం చేయకుండా గ్రామాలలో అభివృద్ధి పనులు సమర్ధవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా పారిశుద్ధ్య పనులు, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బం దులు కలగకుండా చూడాల్సిన బాధ్యత స్పెషల్ ఆఫీసర్లపై ఉంది. అందరి అధికారుల సహకారంతో సమన్వయంతో పనిచేసి గ్రమాలో అభివృద్ధి పనులను ముందు కు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ పరిపాలన ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు. జిల్లా ప్రత్యేక అ ధికారులు గ్రామపంచాయతీల పనితీరును పరిశీలించి తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్ట్ర్ వెంకటరావు అన్నారు. శుక్రవారం క లెక్టర్ కార్యాలయంలో జిల్లా ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు ఇచ్చారు. ఇకనుండి ప్రత్యేక అధికారులు ఆకస్మిక పర్యటన లు చేసి గ్రామపంచాయితీలు తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించనున్నారు. ఈ పరిపాలనలో, ఈ ఆఫీస్, ఈ పరిశీలన, వెబెక్ స ద్వారా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించనున్నారు. జిల్లా ప్రత్యేక అధికారులు ఆకస్మిక పర్యటనలో మెరుగైన సేవలు గుర్తించి గ్రాఫ్ తయారుచేసి ఇవ్వాల్సి ఉంటుంది. వీటన్ని ంటినీ డాక్యుమెంటరీగా రూపొందించి ప్రధానమంత్రి ఎక్స్‌లెన్స్ అవార్డుకు పంపనున్నారు. గ్రామపంచాయితీల రికార్డులు, చెక్‌బుక్‌లు, నగదు ఖాతా, డిజిటల్ కీ, స్పాక్ చార్జ్‌ను ప్రత్యేక అధికారులు స్వాధీనం చేసకున్నారు. అంతేగాకుండా గ్రామపంచాయితీల్లో ట్రాక్టర్లు, ట్యాంకర్స్ తదితర మెటీరియల్‌ను గ్రామపంచాయితీ కార్యాలయాల్లో ఉండేటట్లు చర్యలు చేపట్టారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన విన్నపాలను త్వరగా పరిష్కరించేందుకు గ్రామాలలోని చౌకధరల దుకాణాలు, అంగన్‌వాడీ, , పాఠశాలలను అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రత్యేక అధికారులు పరిశీలించనున్నారు. గ్రామాలలో పదవీకాలం ముగిసిన సర్పంచులను పలువురు సన్మానించారు. బాధ్యతులు చేపట్టేందుకు వచ్చిన ప్రత్యేక అధికారులను ఆహ్వానించి సన్మానాలు చేశారు. గ్రామాలన్నీ ప్రత్యేక అధికారుల పాలనలోకి వచ్చాయి.

# తెలంగాణకు శ్రీరామరక్ష బిఆర్ఎస్ పార్టీనే

### కాంగ్రెస్ ,బిజెపిలు వాటి స్వార్థం కోసం పని చేస్తాయి

### మనం భయపడాల్సిన అవసరం లేదు, భవిష్యత్తు తమదే

### 420 హామీలపై గ్రామాలలో తండాలలో చర్చ పెట్టండి

### మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



**దేవరకొండ,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఎన్నికల హామీలను అమలు చేయకుండా విస్మరించిన కాంగ్రెస్‌కు తగిన బుద్ది చెబుతారని మాజి ఎమ్మెల్యే , నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణకు శ్రీరామరక్ష బిఆర్ఎస్ పార్టీనే అన్నారు.కాంగ్రెస్ ,బిజెపిలు వాటి స్వార్థం కోసం పని చేస్తాయని,బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రయోజనాలకోసమే పోరాడుతుందని తెలిపారు.మనం భయపడాల్సిన అవసరం లేదని, భవిష్యత్తు మనదేనని కార్యకర్తలకు మాజి ఎమ్మెల్యే సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం పని చేశామని, ప్రతి పక్షంలో ఉన్నప్పుడుకూడా ప్రజలకోసమే కొట్లాడుదామని పిలుపునిచ్చారు. అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా తాము ప్రజల పక్షమని మాజి ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఓటమి శాశ్వతం కాదని, గెలుపుకు నాంది అని అన్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోలేని ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రచారంలో అబద్దాలు మాట్లాడిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అసహనం పెరిగిందని విమర్శించారు.గ్రూప్ 1,2 నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 2లక్షల రుణమాఫి ఎందుకు చేయలేదని నిలదీశారు. కార్యకర్తలందరూ ఎంపి,స్థానిక ఎన్నికలలో కష్టపడి పోరాడి సత్తా చూపిద్దామని పిలుపునిచ్చారు. వికలాంగులకు ఫించన్4వేలకు పెంచలేదని,రైతుబంధు, ఫించన్,రుణమాఫి, కరెంటు, ఉద్యోగాలు,వడ్లకు బోనస్ అన్ని హామీలు కాంగ్రెస్ అమలు చేయడంలేదన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని , కాంగ్రెస్ 420 హామీలపై గ్రామాలలో ,తండాలలో చర్చకు పెట్టాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తరహాలో మత్తుకు చిత్తవుతున్న యువత



మొదటి పేజీ తరువాయి

వీరు నల్గొండలోని శివాజీనగర్‌లోని న్యూహెల్త్ కేర్ ఫార్మసీకి చెందిన తౌడోజు నరేష్ ప్రొప్రైటర్, వద్ద ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా టాబ్లెట్‌లు మరియు ఇంజెక్షన్‌లను తీసుకొని వీరు సేవిస్తూ మరియు ఎవ్వరికీ డౌట్ రాకుండా సిగరెట్ పెట్టలో పెట్టి బయట వ్యక్తులకు ఎక్కువ దరకు విక్రయించడం కూడా జరుగుతుంది.

### ఎలాంటి మెడికల్ ప్రిస్క్రిప్ లేకుండా మత్తు కలిగించే టాబ్లెట్స్,ఇంజెక్షన్‌లు విక్రయిస్తే కటిన చర్యలు తప్పవు జిల్లా యస్పీ :

తెలంగాణ రాష్ట్ర ఆదేశాల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచామని అక్రమ గంజాయి రవాణాను మరియు ఇతర మత్తుమందుల విక్రయిస్తే కటిన చర్యలు తప్పవు అని అన్నారు. యువత మాదక ద్రవ్యాలు మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగానికి గురికావద్దని, వాటిని విక్రయించే లేదా వినియోగిస్తున్న వ్యక్తుల సమాచారం గురించి తెలిస్తే, సంబందిత పోలీసు స్టేషన్ గాని డయల్-100 ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి మెడికల్ ప్రిస్క్రిప్ లేకుండా మెడికల్ షాప్ యజమానులు మత్తు కలిగించే టాబ్లెట్స్, ఇంజెక్షన్‌లు విక్రయిస్తే కటిన చర్యలతో పాటూ వారి యొక్క ఆస్తులను జప్తు చేస్తూ పి.డి యక్ట్స్ లు నమోదు చేయబడుతాయి. మాదకద్రవ్యాల సమాచారం ఇచ్చే వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో పోలీసులకు ప్రజలు సహకరించాలని, తెలంగాణ రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహిత తెలంగాణగా మార్చేందుకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పుట్టగొడుగుల్లా చిట్‌ఫండ్‌లు!

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి పరిస్థితుల్లో చిట్‌ఫండ్ నిర్వాహకుల నుంచి ప్రజలు మోసపోకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చిట్‌ఫండ్ యాక్ట్-1982ను తీసుకువచ్చింది. అయితే ఎక్కడా ఈ చట్టం అమలు కావడం లేదు. చిట్‌ఫండ్ నిర్వాహకులు ఇష్టారితిన వ్యవహరిస్తున్నారు. చిట్స్‌లో సభ్యులుగా చేరిన వారిని మోసాలకు గురిచేస్తూనే ఉన్నారు. ఇప్పటికే అనుమతి లేని చిట్స్, ఫైనాన్స్‌ల నిర్వాహకులు మోసం చేయడంతో నిండా మునిగిన వేలాది మంది ప్రజలు, ఇప్పుడు అనుమతి పేరుతో వెలుస్తున్న చిట్‌ఫండ్ సంస్థల ద్వారా కూడా మోసపోతున్నారు.

### -నిబందనలు హుష్‌కాకి....

చిట్‌ఫండ్ దందాలో నిబంధనలేవీ చెల్లుబాటు కావడం లేదు. నిర్వాహకులు చెప్పిందే చట్టం అవుతోంది. నిరుద్యోగులకు మంచి కమీషన్ ఇస్తామన్న ఆశ చూపి చిట్‌ఫండ్ యాజమాన్యాలు వారిని ఏజెంట్లుగా, సూపర్‌వైజర్లుగా, మేనేజర్లుగా నియమించుకుంటున్నారు. మంచి జీతం, మంచి కమీషన్ వస్తుండడంతో చాలా మంది నిరుద్యోగులు ఆయా సంస్థల్లో చేరుతున్నారు. వేతనం, కమీషన్‌కు తగ్గట్లుగా పనిచేయాల్సి ఉండడంతో సభ్యులను చేర్పించే విషయంలో వాళ్లంతా తమకు తెలిసినవారు. బంధువులు, స్నేహితులను సంప్రదించి, చిట్టీలు వేయిస్తున్నారు. తెలిసిన వ్యక్తి వచ్చి చిట్స్‌లో సభ్యత్వం తీసుకోవాలని కోరుతుండడంతో చాలా మంది అందులో చేరుతున్నారు. సభ్యులుగా చేర్పించే వారికే వారి బాధ్యత... తరువాత యాజమాన్యాలదే పెత్తనం..

### పరిమితికి మించి చిట్స్ నిర్వహణ...

చిట్టీల నిర్వాహణకు సంబంధించి చిట్‌ఫండ్ యాక్ట్-1982 ప్రకారం పలు నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అయితే యాజమాన్యాలు ఏవీ కూడా వాటిని అమలు చేయడం లేదు. చిట్ బజినెస్ ఎంత చేయాలన్న దానికి సంబంధిచి సీలింగ్ ఉంటుంది. ఉదాహరణకు క్యాపిటల్ అమౌట్ రూ.కోటి ఉంటే, చిట్ ఫండ్ వాప్యారం రూ.10 కోట్ల వరకు చేసుకునే అవకాశం ఉంటుంది. ఎక్కువ మొత్తంలో వ్యాపారం చేసి దివాలా తీస్తే... అందులో సభ్యులుగా ఉన్నవారందరు నష్టపోవాల్సి వస్తుందని ఈ సీలింగ్ పెట్టారు. కానీ చాలా వరకు చిట్‌ఫండ్ యాజమాన్యాలు ఆ నిబంధనలేవీ పాటించడం లేదు. నిబంధనలను అతిక్రమించి అడ్డగోలుగా గ్రూపులను నడుపుతున్నారు. ఒక్కో సంస్థలో పదు సంఖ్యలో గ్రూపులను తయారు చేసి రూ.కోట్లల్లో వ్యాపారం సాగిస్తున్నారు. దీంతో సభ్యులు చెల్లించే డబ్బులకు భరోసా లేకుండా పోతుంది. చిట్‌ఫండ్ నిర్వాహకులు ఎప్పుడు బిచాణా ఎత్తేస్తారో తెలియదు. ఎవరిని అడగాలో కూడా తెలియదు. ఏదో కమీషన్‌కు ఆశపడి సబ్యులను చేర్పించిన వారిని ప్రశ్నిస్తే... వారేం చేయలేని పరస్థితి.

చిట్ తీసుకున్నప్పుడే ఎన్ని ఇబ్బందులో....

చిట్‌ఫండ్‌లో సభ్యుడిగా చేరిన వ్యక్తి నెలనెలా సక్రమంగా చిట్‌డబ్బులు చెల్లిస్తూ తనకు అవసరం ఉందని చిట్ తీసుకోవాలనుకున్నప్పుడు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చిట్ తీసుకున్న తయారువాత ప్రభుత్వం ఉద్యోగుల ష్యూరిటీ కావాలంటూ మెలిక పెడుతారు. ఉద్యోగి ష్యూరిటీ ఇచ్చినా కూడా సకాలంలో డబ్బులు చెల్లించడం లేదు. రేపుమాపు అంటూ తిప్పుకుంటున్నారు. కొన్ని చిట్‌ఫండ్‌ల నిర్వహకులు నెలల తరబడి కూడా డబ్బుల కోసం తిప్పుకుంటున్నారు. దీంతో రోజు చిట్‌ఫండ్ కార్యాలయాల్లో ఏదో ఒక గొడవ జరుగుతూనే కనిపిస్తోంది.

### పట్టించుకోని యంత్రాంగం....

పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న చిట్‌ఫండ్ కంపెనీలకు ఎలాంటి అనుమతులు ఉన్నాయి. వాటికి ఉన్న పరిమితి ఎంత, ఎంతమేర వ్యాపారం సాగిస్తున్నాయి అన్న విషయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించడం లేదు. దీంతో తమను అడగేవారు లేరనే ధీమాతో చిట్‌ఫండ్ నిర్వాహకులు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు చిట్‌ఫండ్‌ద సంస్థలు సాగిస్తున్న వ్యాపారాల విషయంలో తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నా... ఆ దాఖలాలు కనిపించడం లేదు. చిట్‌ఫండ్స్‌లో జరుగుతున్న మోసాలు, సీలింగ్‌ను దాటి నడుపుతున్న వ్యాపారాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# గ్రామ ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టిన అధికారులు



**పెన్‌పహాడ్,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

గ్రామ సర్పంచుల పదవీకాలం జనవరి 31తో ముగియడంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల పాలనకు అధికారులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పెన్‌పహాడ్ ,దుబ్బతండా స్పెషల్ అధికారి కృష్ణసందీప్ మాట్లాడుతూ గ్రామాలో సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అదేవిదంగా మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో గ్రామ ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని ఇన్చార్జ్ ఎంపిడివో బానాల శ్రీనివాస్ తెలిపారు.

# ఘనంగా ఉపాధిహామి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి02,ప్రభాతవార్త:**

మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధిహామి సిబ్బంది,కూలీలు పని జరిగే ప్రదేశం వద్ద కేకులు కట్ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు,శుక్రవారం నాడు యర్రకుంటతండా గ్రామంలో జరుగుతున్న పని ప్రదేశం వద్ద ఎంపిడివో జి.బాలకృష్ణ,ఎపివో శ్రీనివాస్‌లు కూలీల చేత కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు,అనంతరం ఎంపిడివో జి.బాలకృష్ణ మాట్లాడుతూ మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకం ఏర్పడి నేటితో 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధీహామి కూలీల చేత సిబ్బంది కేకులు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు,గ్రామాలలో వలసలు నివారించి పేద ప్రజల జీవనోపాధి కల్పించి వారి కుటుంబ ఆర్ధిక స్థితిగతులను పెంపొందించడ ంతో గ్రామాలను అభివృద్ధి చేయడయే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు,ఈ పథకంలో చిన్ననన్నకారు రైతుల భూములను అభివృద్ధి చేసుకోవడాని ్నకి చాల పనులు ఉన్నాయని,



మండలంలోని రైతులందరు ఉపాధిహామి పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాస్,ఈసీ నాగేంద్రచారి టిఏలు దశరథరెడ్డి, గిరిబాబు, అలివేలు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్అసిసెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## టైం పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదుస్సు

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 2:**

హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో అగ్ని ప్రమాదాలను ఎలా నివారించవచ్చు అనే అంశంపై హాలియా ఫైర్ స్టేషన్ అధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఫైర్ స్టేషన్ ఎస్.ఐ. జానయ్య వచ్చే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని అగ్ని ప్రమాదాలకు గురికాకుండా అగ్నిని ఎలా అర్పాలో విద్యార్థులకు వివరించారు. అగ్నిమాపక సిబ్బంది చేసిన ప్రయోగాలు విద్యార్థులను అలరించాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి ఎస్.ఐ. జానయ్యకు మెమెంటో అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో



ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రత్యేకాధిరుల పాలన ప్రారంభం

**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి02,ప్రభాతవార్త:**



గ్రామాలలో సర్పంచుల పదవికాలం ముగియడంతో మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో శుక్రవారం నాడు ప్రత్యేక అధికారులు భాధ్యతలను స్వీకరించారు,మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపీడివో జి.బాలకృష్ణ భాధ్యతలు తీసుకోవడం జరిగింది,వారికి గ్రామ పంచాయతీ సిబ్బంది శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ సిబ ్బంది అందరు సమయపాలన పాటించి గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో ఎంపివో మోహన్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి వినోద్, గ్రామపంచాయతీ వర్కర్లు ఎ.శివచారి, దానయ్య, దానమ్మ, లక్ష్మమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

-దొంతం చంద్రశేఖర్ రెడ్డి

**చింతపల్లి ప్రభాతవార్త:**



ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరుగా పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పట్టభద్రుల ఓటు ఉన్నా కూడా ప్రతి ఒక్కరు తిరిగి ఓటు నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేస్తూ ఫిబ్రవరి 6వ తేదీని చివరి తేదీగా ప్రకటించారని తెలిపారు. కావున ప్రతి ఒక్క పట్టభద్రులు ఓటు నమోదు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని పిలుపునిచ్చారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలి

-ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్

**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి02,ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్ధి,విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలని దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు,శుక్రవారం నాడు మండలంలో భారత్ విద్యార్థి ఫెడరేషన్ ఆద్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో,ఆదర్శపాఠశాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమన్నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న సమయంలో భోజన వసతి కల్పించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు రమావత్ లక్ష్మణ్, పిఏపల్లి మండల అద్యక్షులు బుషరాజు రాము,కార్యదర్శి దున్న రవి, ఈసం అనిల్, ఎన్.మహేష్, అర్జున్, రాకేష్, పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో అంధుల పాటల కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 2:** హాలియాలోని కృష్ణవేణి పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన ఇట్రాడ్ సోచ్ సంస్థ అధ్వర్యంలో శుక్రవారం అంధు ల పాటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంధులు పాడిన అద్భుతమైన పాటలు విద్యార్థులను అలరించాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని ప్రతిభకు వైకల్యం అడ్డురాదని విద్యార్థులందరూ అత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని చేరుకోవాలని అకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పదవికి మాత్రమే విరమణ, ప్రజాసేవకు కాదు

-కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

**చింతపల్లి ప్రభాతవార్త:**



దేశాన్ని ఆదర్శంగా నిలిపిన కృషిలో సర్పంచుల పాత్ర ఎనలేనిదని, ప్రస్తుతం పదవి కాలం ముగిసిన, మీ పదవికి మాత్రమే విరమణ, ప్రజాసేవకు కాదని, ముందు ముందు ఉన్నత పదవులు అవరోధించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సేవ చేసిన సర్పంచ్‌లకు, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయించిందని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రకటించిన ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులలో తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధికంగా ఎంపిక అయినవి, అంటే సర్పంచ్‌ల కృషి, పట్టుదల సమర్ధవంతమైన పాలన దీనికి కారణమని ఆమె అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠదామలు నెలకొల్పడంలో, దేశానికి ఆదర్శంగా నిలిపిన కృషిలో సర్పంచ్‌ల పాత్ర ఎనలేనిదని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం పదవి కాలం ముగిసిన, మీ పదవికి మాత్రమే విరమణ, ప్రజాసేవకు కాదని, ముందు ముందు ఉన్నత పదవులు అవరోధించాలని కోరుకుంటున్నాని ఆమె అన్నారు.

## బాలు నాయక్‌కు మంత్రి పేదవి ఇవ్వాలి

-ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లింలు


**చింతపల్లి ప్రభాతవార్త:**



చింతపల్లి మండల కేంద్రంలోని మస్లిం మైనార్టీలు ఈద్గా వద్ద వేసిన సీసీ రోడ్డును పరిశీలించి, దేవరకొండ శాసనసభ్యుడు నేనావత్ బాలునాయక్‌కి మంత్రి పదవి రావాలని చింతపల్లి ముస్లిం, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి 3 దశాబ్దాలుగా సేవలందిస్తూ, రెండు మార్లు శాసనసభ్యుడిగా లక్షలాది మంది ప్రజల, వేలాది మంది కార్యకర్తలకు భరోసగా ఉంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కి మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం: శివర్ల రమేష్

**చింతపల్లి ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ కళ్యాణ్ నాయక్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ పాల్గొని వారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కళ్యాణ్ నాయక్ 2019 శాసనసభ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగ పోటీ చేశారు. వారికి ఈ పదవి బాధ్యతలు రావడం సంతోషకరమని రమేష్ అన్నారు. వారి వెంట కుర్మపల్లి ఎంపీటీసీ ఎగిరిషెట్టి అనిత, పోలపల్లి రాంనగర్ మాజీ సర్పంచ్ కాసోజి బ్రహ్మాచారి, సందుపట్ల రాజేశ్, గాదరి జంగయ్య, సుమన్ నాయక్, గొడ్డటి మధు, బజారు మహేష్, గోవిందరాజు, లక్ష్మణ్ సాగర్, గడ్డి మహేందర్ పాల్గొన్నారు.

# వచ్చే పార్లమెంట ఎన్నికల్లో సత్తా చాటుదాం

**ఆరు గ్యారెంటీలపై చేతెలెత్తేసిన కాంగ్రెస్**

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా నల్లగొండ జిల్లా ప్రజలకు సాగు నీళ్ల అందించకుండా ఖమ్మం జిల్లాకు తరలించడం, దీనిపై నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం దురదృష్టకరమని బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదామన్నారు. బిఆర్ఎస్ అధికార పక్షంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా మనమెప్పుడూ ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. తెలంగాణను అన్ని రంగాలోల దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలబెట్టింది టిఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన పోరాడుదామని తెలిపారు. ఆరు గా ్యరెంటీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డి చేతులెత్తేశారని ఆయన అన్నారు. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తేనే గ్యారెంటీలను అమలు చేస్తామంటున్నారని విమరి ్శంచారు.



కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదన్నారు. ఆ పార్టీకి గతంలో వచ్చిన సీట్లు కూడా రావన్నారు. ఇండియా కూటమిలో ముఖ్యమైన పార్టీలు వెళ్లిపోయాయని తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాడే వారికే భవిష్యత్ మనకే ఉంటుందని చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడవద్దన్నారు. అందరం కలిసి పనిచేద్దా ్దమని పిలుపునిచ్చారు. ఓటమిపై సమీక్ష జరుపుదామన్నారు. తప్పొప్పులు సరి చేసుకుని ప్రజల పక్షాన నిలబడుతామన్నారు. త్వరలో జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు తమ నియోజకవర్గంలోని అర్హులైన పట్ట భద్రులను ఓటర్‌గా నమోదు చేసుకునేలా కృషి చేయాలని, ఓటర్ నమోదుకు ఇంకా నాలుగు రోజుల సమయం మాత్రమే ఉన్నందున ఓటరు నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఫిబ్రవరి 4వ తేదీన స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగే విస్తృత స్థాయి సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కోరారు.

**బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు సూర్యదేవర మాధవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం:**

కోదాడ పట్టణంలోని 18వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు మాధవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. అధికారంలో ఉన్నామని బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించే ది లేదని హెచ్చరించారు. దాడులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. మహిళలపై దాడులు చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు.

# వయోవృద్ధులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ కొన్ని విషయాల్లో సైబర్ మోసాలకు గురవుతున్నారని వాటిపై వయోవృద్ధులు అప్రమత ్తంగా ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి జో ్యతి పద్మ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో గూగుల్ సంస్థల సహకారంతో నిర్వహించిన సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ భాద్యులు శా ్యమ్ ప్రాజెక్టర్ ద్వారా ప్రజంటేషన్ చేస్తూ సైబర్ నేరాలను వివరించారు. నేరగాళ్లు ఎవరికీ కనిపించ కుండా అనేక మోసాలకు పాల్పడుతుంటారని అంతర్జాలం, సెల్‌ఫోన్లు వినియోగించేటప్పుడు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసు కోవాలన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురి కాకుండా భద్రతకు సంబంధించిన బ్రోచర్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్




కోదాడ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, కార్యదర్శి మల్లెంపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు, కార్యదర్శి హమీద్‌ఖాన్, రాష్ట్ర నాయ కులు రావెళ్ల సీతారామయ్య, పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, సుదర్శనరెడ్డి, లక్ష్మీనర్సయ్య, వరప్రసాద్, రఘు, భ్రమరాంబ పాల్గొన్నారు.

# సబ్‌కోర్టు మంజూరు పట్ల న్యాయవాదుల హర్షం

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

కోదాడలో సబ్‌కోర్టును ఏర్పాటు చేస్తూ ప్రభుత ్వం జీవో నెంబర్ 62ను జారీ చేయడం పట్ల కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ న్యాయమూర్తులు శ్యాంసుందర్, భవ్యలతో కలిస బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా న్యాయవాదులు చేస్తున్న కృషికి ఫలితంగా రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల కలను సాకారం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోదాడ నియోజకవర్గంలోని కోదాడ, నడిగూడెం, మునగాల, చిలుకూరు, అనంతగిరి మండలాల పరిధిని సబ్‌కోర్టుగా నిర్ణయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, హైకోర్టు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సబ్‌కోర్టు ఏర్పాటుతో కక్షిదారులకు సత్వర న్యాయం జరగడంతో పాటు ఖర్చులు, సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస నాయుడు, సెక్రటరీ శరత్‌బాబు, జాయింట్ సెక్రటరీ సీతా రామరాజు, ట్రెజరర్ పాషా, న్యాయవాదులు రాధాకృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, పగడాల రామచంద్రారెడ్డి, యశ్వంత్, రంగారావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైవిరెడ్డి 7వ వర్ధంతి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



స్థానిక శ్రీసాయివికాస్(వైవిరెడ్డి) డిగ్రీ కళాశాలలో శుక్రవారం కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు వైవి రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా ఆలయ చిత్రపటానికి ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో ఎస్ఎస్‌రావులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నిరాడంబరుడు, మృధుబాషి, గొప్ప మానవతావాది, ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి వైవిరెడ్డి అని, చదువుకునే పేద విద్యార్థులకు దేవుడు అని, అలాంటి మహోనీయుడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తనకు మార్గదర్శి వైవి రెడ్డి అన్నారు. త్వరలో ఎంఎస్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో కోదాడలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైవిరెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి. నాగేశ్వరరావు, అధ్యాపకులు ప్రసాద్, శ్రీనివాస్, గంగాధర్‌రావు, ఆఫీస్ సిబ్బంది గోపి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.




# బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు

*నడిగూడెం పిబ్రవరి 2 ప్రభాతవార్త*



గ్రామపంచాతీ సర్పంచుల పదవీకాలం ముగియటంతో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. శుక్రవారం మండలంలోని 15 గ్రామ పంచాయతీ లకు ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు. తహసిల్దార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, ఉధ్యానవనశాఖ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు తదితర శాఖా అధికారులు బాధ్యతలు చేపట్టారు. పదవికాలం ముగిసిన సర్పంచుల నుంచి రికార్డులను స్వాధీన పర్చు కున్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా అందుబాటులో ఉండి ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించేందుకు సహకరించారు. కార్య క్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎంపిడివో సయ్యద్‌ఇమామ్, వ్యవసాయశాఖ అధికారి రాజ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

*నడిగూడెం పిబ్రవరి 2 ప్రభాతవార్త*




రైతులంతా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకలు ఎన్.గోపి అన్నారు. మండలంలోని వల్లాపురం గ్రామంలో శుక్రవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేలలో భూసారం పెరగాలంటే సహజసిద్ధ పద్దతులైన జీవామృతం, ఘన జీవామృతం తయారుచేసి ఉపయోగించుకోవాలన్నారు. నేలలో భూసారం పెరగడంతో పంటరోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. వరిపంటను ఆశించే చీడపీడల నివారణకై వేపాకుల కషాయం, దశపత్ర కషాయం, జీవామృతం తదితర వాటిని తయారుచేసుకుని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటను ఆహారంగా తీసుకుంటే ప్రాణాంతక వ్యాధులు రావన్నారు. సహజసిద్ధ పద్దతులు పాటించడంతో పెట్టుబడులు తగ్గి దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ నాయక్‌ను సన్మానించిన బిజెపి నాయకులు

**దేవరకొండ,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కళ్యాణ్ నాయక్‌ను దేవరకొండ బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్ర వారం కళ్యాణ్‌నాయక్ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా హైద్రాబాద్ వెళ్లి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండాల అంజయ్య, ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, తిరుపతి గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చండీశ్వర్, ఎస్సీ మోర్చా జిల్లా కోశాధికారి నాగిళ్ల సైదులు, ఉపాధ్యక్షులు గంజి హరి, వాణిజ్య సెల్ కన్వీనర్ అర్థం రమేష్, మల్లేష్ నాయక్, అంజి నాయక్, చిత్రం ఉదయ్, శంకర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరుకు తరలిన మహిళా కాంగ్రెస్ నాయకులు

కట్టంగూర్, ఫిబ్రవరి 2,(ప్రభాతవార్త



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పార్లమెంట్ మహిళ కా ంగ్రెస్‌పార్టీ సమీక్షా సమావేశంలో యాదాద్రి జిల్లాలోని ఆలేరులో నిర్వహించగా మండలం లోని పలువురు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. జిల్లా మహిళా కా ంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకమ్మ అధ్యక్షతన తరలివెళ్లారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి జానకమ్మ మాట్లా డుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి,నల్లగొండ పార్లమెంట్‌ను కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించేందుకు మహిళా కా ంగ్రెస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలేరులో జరిగిన సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య, జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మేడి ఈశ్వరమ్మ, పట్టణ అధ్యక్షు రాలు తండు పద్మ, ఉపాధ్యక్షురాలు ఊట్కూరి జ్యోతి పాల్గొన్నారన్నారు.

## ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త



మహాత్మాగాంధి గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంల, చౌడంపల్లి గ్రామ పంచాయితీల నందు కూలీలతో ఉపాధి హామీ పథకం ఆవిర్భావ సంబరాలను మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో ఏపిఓ, టిఏ, ఎఫ్ఏ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొని అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.

## త్రాగునీటి సమస్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

త్రిపురారం,2ఫిబ్రవరి,(ప్రభాతవార్త:



రాబోయే వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక ప్రణాళికతో పని చేయాలని రాజేంద్రనగర్ ప్రత్యేక అధికారి గార్లపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక అధికారిగా నియమితులైన ఆయన శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు ,గ్రామస్తులతో తాగునీటి సమస్యపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగు నీటి వృధాను అరికట్టి అందుబాటులో ఉన్న తాగునీటి వనరులను సద్వినియోగం చేసుకునేందుకు అందరూ సహకరించాలని అన్నారు. గ్రామంలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావలని ,పరస్పర సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేద్దామన్నారు.అనంతరం తాజా మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సునీత, ఉప సర్పంచ్ పాల్తి ధర్మనాయక్‌తోపాటు పాలకమండలి సభ్యులను పంచాయతీ కార్యదర్శి లింగం రాధిక ఆధ్వర్యంలో పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, సిబ్బంది,వామనాచారి, నాగరాజు,తదితరులు ఉన్నారు.

# గ్రామస్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేయాలి

బిజెపి రాష్ట్రనాయకురాలు కన్నంతరెడ్డి శ్రీదేవిరెడ్డి

కట్టంగూర్,ఫిబ్రవరి 2,(ప్రభాతవార్త

బిజెపిని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకన్నగౌడ్ అధ్యక్షతన జరిగిన మండలస్థాయి సమావేశం లో ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ ఫిబ్రవరి 4-8వ తేదీలలో జరిగే గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్‌లో కాషాయపు జెండాను ఎగురవేయాలని, అందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పసుల సైదులు, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాధురి వెంకట్‌రెడ్డి,



మాజీ మండల అధ్యక్షులు ముదుసు బిక్షపతి, యువ మోర్చా మండల అధ్యక్షులు బసవోజు వినోద్ ,బొడ్డుపల్లి ఆంజనేయులు, నాగరాజు,ఐతగోని శివ,నీలం నాగరాజు, బత్తిని నాగరాజు,మల్లికార్జున్,కృష్ణారెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు,కారంపూడి సాయికుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 02,(ప్రభాతవార్త:



నల్లగొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం పట్టణంలోని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు అభిమానులు బంధుమిత్రుల సమక్షంలో కేక్‌కట్‌చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ మున్సిపల్ కాంగరెస్ పార్టీ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో జీవించాలని దేవుణ్ణి వేడుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయంగా మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, నల్లగొండ మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు వంగాల అనిల్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆత్మీయ అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్‌కు ఆర్థిక సాయం

మునగాల, ఫిబ్రవరి 2:



మండలం పరిధిలోని నరసింహులగూడెం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన షేక్ లతీఫ్ భార్యకు శు క్రవారం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్లు రూ.26వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాసిమెంట్‌కు చెందిన తోటి లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## గ్రామాలకు ప్రత్యేక పాలన అధికారులు

**నాగారం ప్రభాతవార్త:**గ్రామాల్లో సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో మండలంలోని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. మండలంలోని 14 గ్రామ పంచాయతీలు ఉండగా శుక్రవారం ప్రత్యేక అధికారులు బాధ్యతలను స్వీకరించారు. వర్ధమానుకోట, పేరబోయినగూడెం గ్రామాలకు ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ వి.బ్రహ్మయ్య, నాగారం, శాంతినగర్ గ్రామాలకు ఎంపీడీఓ జి.శోభారాణి, ఫణిగిరి, మామిడిపల్లి గ్రామాలకు ఎంపీఓ ధార శ్రీనివాస్, ఈటూరు, మాచిరెడ్డిపల్లి గ్రామాలకు పీఆర్ డీఈఈ కొండయ్య, డి.కొత్తపల్లి, నర్సింహులగూడెం గ్రామాలకు డిప్యూటీ తహసిల్దార్ షాహిన్ బేగం, పస్తాల, నాగారం బంగ్లా గ్రామాలకు మండల వ్యవసాయశాఖ అధికారి పి.గణేష్, పసునూర్, లక్ష్మాపురం గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ సిహెచ్.చందనలను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది.

## ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత చర్యలు పాటించాలి: ఎస్ఐ లోకేష్

మునగాల, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త:

రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు రోడ్డు భద్రత చర్యలను తప్పక పాటిస్తూ ప్రమాద రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఎస్ఐ లోకేష్ అన్నారు. జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు నెల రోజుల పాటు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు, వాహనదారులతో కలిసి రోడ్డు భద్రతపై అవగాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగేశ్వర్‌రావు, స్థానిక పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్స్, ఓనర్స్, వాహనదారులు పాల్గొన్నారు.



## చదువుతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే సామేలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



చదువుతోనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివుకుని ఉన్నతంగా ఎదగాలని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు అన్నారు. శుక్రవారం అడ్డగూడూరు పరిధిలోని మంగమ్మగూడెం గురుకుల సంక్షేమ బాలికల పాఠశాలకు నాబార్డ్ నుండి మంజూరైన రూ.కోటి నిర్మించే అదనపు స్నానాల గదులు, మరుగుదొడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పాఠశాలలో మౌలిక వసతులకు తన ప్రత్యేక నిధుల నుంచి రూ.15లక్షలు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎంఆర్ విజయోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, ఎంపీటీసీ భారతమ్మ, ఎంపీడీఓ చంద్రమౌళి, ప్రిన్సిపాల్ రూప, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, ఇటికాల చిరంజీవి, నిమ్మనగోటి జోజి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

...బకరం శ్రీనివాస్

చండూరు,2ఫిబ్రవరి,ప్రభాతవార్త: ప్రస్తుత పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి మాదిగలకు ఇచ్చిన హామీని బిజెపి పార్టీ నిలబెట్టుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లిగంటి రమేష్ మాదిగ అధ్యక్షతన స్థానిక మార్కెట్‌యార్డులో ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చండూరు మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి మాదిగలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ,ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి బిజెపి పార్టీ చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్నా ఎస్సీ వర్గీకరణ సమస్యపై పార్లమెంటులో 9నిముషాలు కూడా మాట్లాడలేని పరిస్థితి అన్నారు.మాదిగలను మోసం చేయాలని చూస్తే మాదిగ, మాదిగ ఉప కులాలు బిజెపి పార్టీకి బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు ఇప్పటికైనా మాదిగల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. మహాజన సోసలిష్టు



పార్టీ చండూరు మండల నూతన కమిటి అధ్యక్షుడిగా కురుపాటి శంకర్, ఉపాధ్యక్షులుగా ఆకారపు మల్లిఖార్జున్ , పోలె సురేష్,ప్రధాన కార్యదర్శిగా నల్లగంటి విజయరామరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ, ఎమ్మార్పిఎస్ గౌరవాధ్యక్షులు ఆకారపు యేసు,నియోజకవర్గ బాధ్యులు బుసిపాక శంకర్,ప్రధాన కార్యదర్శి గంటకంపు అశోక్, యాలాద్రి, బుప్పక సురేష్, బుసిపాక వాసు, ఇరిగి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

...నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి,2ఫిబ్రవరి,ప్రభాతవార్త: ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు.శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన ఆశవర్కర్లతో కలిసి పిహెచ్‌సి డాక్టర్ శుభశ్రీకి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యం లో ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామీణ బందును జయప్రదం చేయాలని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయినా రైతాంగ, కార్మిక సమస్యలను పరిష్కరించ లేదని విమర్శించారు.భారత్ వెలిగి పోతుంది, అచ్చాదిన్ ఆయేగా, విశ్వగురు వంటి మోస పూర్తి నినాదాలు ఇచ్చినా ఏమి ఒరగలేదని



అన్నారు.అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామి ఇచ్చి నేడు ఉద్యోగ కల్పన పడిపోయిందని,నిరుద్యోగం 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని, శ్రామికుల వేతనాలు పడిపోయాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం 26వేలు, రైతాంగానికి గిట్టుబాటు ధర, పార్లమెంటులో గిట్టుబాటు ధర చట్టం చేయాలని, కల్తీ లేని ఎరువులు నేరుగా ప్రభుత్వమే సప్లై చేయాలని అన్నారు. వామపక్షాలు పార్లమెంటులో ఉపాధిహామి చట్టాన్ని తీసుకువస్తే ఆ చట్టాన్ని నీరుగార్చి, ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూలీమీదనే ఆధారపడ్డ లక్షల కుటుంబాలు ఉన్నాయని, ఇప్పటికైనా రోజు కూలి 600 ఇవ్వాలని , ఉపాధి చట్టంలో ఉన్న వందరోజుల పనిని 200ల రోజులకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశవర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రాథోడ్ కవిత, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ల కవిత, కమిటి సభ్యులు ఏదుళ్ల సునీత, విజయలక్ష్మి, శోభ, సునీత, ధనలక్ష్మి, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన సర్పంచులకు ఘనసత్కారం

- సర్పంచుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిన ఎంపిపి

-సహకరించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటాం- సర్పంచ్‌లు

మునుగోడు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన సందర్భంగా మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ అధ్యక్షతన శుక్రవారం సర్పంచుల ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు సర్పంచులు పడ్డ కష్టం ఎనలేనిదన్నారు. గ్రామపంచాయితీ నిధులే కాకుండా ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాన్ని రంగాలలో ముందుకు వెళ్లేవిధంగా ప్రయత్నించామన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరిస్తూ గ్రామ ప్రధమ సేవకుడిగా చేసిన పనులను పూర్తి చేశారు. ఐదుసంవత్సరాల



పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసినందుకు మండల అధికారులతోకలిసి సర్పంచులకు ఘనసత్కారం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలకాలంలో పాలకవర్గంతో కలిసిఅనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామాలలో రోడ్ల వెంట చుట్టుపక్కల పచ్చని చెట్లతో పల్లెలు పచ్చగా ఉండేవిధంగా కృషి చేశామన్నారు. పల్లె ప్రకృతి, స్మశానవాటిక, పల్లె ప్రగతి వంటి కార్యక్రమాలు గ్రామాలలో చెరగని ముద్రగా కనిపిస్తాయన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన మండల అధికారులకు, పంచాయితీ కార్యదర్శులకు, గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఆర్.భాస్కర్, తహసిల్దార్ ఎం.నరేందర్, పోలీస్ ఎస్ఐ సిహెచ్.వెంకటేశ్వర్లు, మండల పంచాయితీ అధికారి సుమలత రెడ్డి, డిప్యూటి తహసిల్దార్ ఎన్.నరేష్, సూపరిండెంట్ విజయభాస్కర్, వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసిలు బీమనపల్లి సైదులు, చెరుకు కృష్ణయ్య, వంటపాక వెంకటమ్మ, వెంకప్ప, పొలగోని విజయలక్ష్మి, సైదులు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కాబోయే నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యల్లారెడ్డిగూడెం మాజి ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి మరియు స్థానిక నాయకులు ఆయనను శుక్రవారం ఆయన నివాసంలో కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో వనం శ్రీనివాస్, మేడి శ్రీనివాస్, చిక్కుల శివ, శ్రీను, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు వార్త

## అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

... తహసీల్దార్

నాంపల్లి,2ఫిబ్రవరి,ప్రభాతవార్త: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హత ఉన్న పట్టభద్రులు ఈ నెల 6వ తేదీలోగా ఓటు నమోదు చేసుకోవాలని , గతంలో ఓటు పొందినా మళ్లి కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలని నాంపల్లి తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1,2020 తేదీలోపు గ్రాడ్యుయేట్ పూర్తి చేసినవారు మాత్రమే నమోదు చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులు నిరుద్యోగులు, విద్యార్థులు 2020 నవంబర్ కంటే ముందు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటు కోసం ధరకాస్తు చేసుకోవాలని కోరారు.

## లక్ష్మి నరసింహస్వామి ప్రమాదబీమాకు అపూర్వ స్పందన

చండూరు,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మాజి పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర బిజెపి నాయకులు బూర నరసయ్యగౌడ్ గిగా ఫౌండేషన్ లక్ష్మి నరసింహస్వామి 5 లక్షల ప్రమాద బీమాకు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పందుల సత్యంగౌడ్ తెలిపారు. శుక్రవారం చండూరు మున్సిపాలిటీలోని 1వ వార్డులో అర్హులైనవారినుండి 150 రూపాయలు చెల్లించిన ఐదు లక్షల బీమా ధరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ నరసన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లెట్ల పెద్ద పాండు, దోటి నవీన్,తొంతరగోని ఆంజనేయులు,కట్ట వెంకన్న, పాల్గొన్నారు.

## ఘనంగా శాసనమండలి చైర్మన్ గుత్తా జన్మదిన వేడుకలు

మునుగోడు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి 70వ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్‌పార్టీ నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బొల్లం సైదులు, పందుల పాపయ్య, బండారు రఘు, మేకల కృష్ణయ్య, కంప దుర్గయ్య, పందులసైదులు, సిర్గమల్ల హరిబాబు, యాదయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో పెద్దపులి సంచారంపై అధికారుల ఆరా...

**రామన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త**

రామన్నపేట మండల శివారులో పెద్దపులి సంచరిస్తుందనే అనుమానాలతో ఫారెస్ట్ అధికారులు, స్దానిక పోలీసులు అప్రమత్తమయ్యారు. పూర్తి వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం ఓ గూడ్సు రైలు వెళుతున్న క్రమంలో అందులో ఉన్న గార్డు రమేష్ గూడ్సు వెళ్ళిన అనంతరం 48వ పిల్లర్ వద్ద నుండి పెద్దపులి రామన్నపేట శివారు పరిదినుండి కొమ్మాయి గూడెం గ్రామం వైపు రైల్వేట్రాక్‌ను దాటుతూ వెళ్ళినట్లు చూసానని స్దానిక రైల్వేస్టేషన్‌లో సమాచారమందించాడు. అప్రమత్తమైన రైల్వే సిబ్బంది కొమ్మాయిగూడెం ప్రజలను అప్రమత్తం చేసి స్దానిక పోలీసులకు, అటవీశాఖ సిబ్బందికి సమాచారం చేరవేశారు. దీంతో అటవీశాఖ సిబ్బంది, సి.ఐ ఎన్. వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో పరిసర ప్రాంతాలలో ఉన్న రైతులను, పశువుల కాపరులను అప్రమత్తం చేసి పులి జాడ కోసం కలియతిరిగారు. ఈ విషయ ం తెలిసిన ఇరు గ్రామస్తులు ఎప్పుడు ఏ సంఘటన జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్బంగా సి.ఐ



వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వచ్చింది పెద్దపులి అవునా కాదా అని నిర్దారణకు రాలేదని అటవీశాఖ అధికారుల బృందంతో పాటు పోలీసు సిబ్బందిని కూడా అలర్ట్ చేసినట్లు ప్రజలు ఆందోళన చెందాల్సివసరం లేదని భరోసానిచ్చారు.

# ప్రధానోపాధ్యాయురాలు దేవపాలకు ఆత్మీయ వీడ్కోలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:**



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఇటీవల బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయురాలు దేవపాలకు ఉపాధ్యాయులు, విద్యార్థుల నుంచి అరుదైన గౌరవం దక్కింది. బదిలీపై వెళ్తున్న దేవపాలకు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. స్వామి అధ్యక్షతన శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెకు బహుకరించారు. గత తొమ్మిదేళ్ళ క్రితం పాఠశాలకు వచ్చి అకుంటిత దీక్షతో పాఠశాల అభివృద్ధికి కృషి చేసి ఎందరో విద్యార్థుల ఉజ్వల భవితకు బీజం వేశారని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడికి వెళ్ళినా వృత్తికి వన్నె తీసుకొచ్చే విధంగా పనిచేయాలన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తొమ్మిదేళ్ళ కాలంలో పాఠశాల ఉపాధ్యాయులు అందించిన సహకారం మరువరాని దన్నారు. ఈ పాఠశాలలో పని చేసిన కాలం ఎంతో తృప్తి నిచ్చిందని పేర్కొన్నారు. తనకు వీడ్కోలు పలికిన ఉపాధ్యా యులకు, విద్యార్థులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పదో తరగతి విద్యార్థులుగా బాగా చదివి మంచి ఫలితాలను తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లతీఫ్, నాగయ్య, నజీరున్నీ స, మహేశ్వరి, కృష్ణ, శ్రీనివాసు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ఉపాధ్యాయులు యాదయ్య, రాంమూర్తి, జానిబాబా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి కనబడుటలేదని కేసు నమోదు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

పరాయి రాష్ట్రానికి చెందిన వ్యక్తి గత కొన్ని రోజులుగా కనబడటు లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి గ్రామంలోని రాశి రిఫ్యాక్టరీస్‌లో పని చేయుటకు గత నెల రోజుల క్రితం మధ్యప్రదేశ్ రాష్ట్రం చాక్‌ఘాట్, రేవా రోడు వార్డు నెం.14/32 నివాసి అయిన రాధేశ్యాం తండ్రి గంగా ప్రసాద్ (33)సం॥ వచ్చినాడు.కాగా జనవరి 12న మధ్యాహ్నాం సమయంలో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళిన రాధే శ్యాం తిరిగి రాలేదు.అయితే అతను తన స్వంత గ్రామానికి కూడా వెళ్ళలేదని నిర్ధారించుకున్నాక అక్కడే పని చేస్తున్న మధ్యప్రదేశ్ కు చెందిన రాంజతన్ కేవట్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# అర్చకులకు ఘన సన్మానం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మాంద్ర గ్రామ శివారులో నెలవై ఉన్న స్వర్ణగిరి శ్రీ పట్టాభి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మాంద్ర గ్రామ అర్చకులు ఉత్తరపల్లి మణికంఠాచార్యులుకు శ్రీ రామదాసు సేవా సంస్థ చైర్మన్ ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ వ్యవస్థాపకులు పెందోట సోమయ్య ఉమ దంపతులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులు, గట్టోజు విక్రం శర్మ, వేట వెంకన్న, చెత రాశి సత్తయ్య, పెందోట భిక్షం చారి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారికి సన్మానం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తి కావడంతో గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణకు జిల్లా ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి-2 పుల్లెంల ముత్తయ్య, వార్డు సభ్యులు మేడబోయిన శ్రీనివాస్‌లు ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సుభానుద్దీన్ పాల్గొన్నారు.

# బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

చెర్వుగట్టు గ్రామ మాజి సర్పంచ్ అందరి వాడు మల్గ బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంధాలయాల సంస్థ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు మండల నాయకులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరి మన్ననలను పొందిన బాలకృష్ణ రాజకీయంగా మరింతగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.






# ఘనంగా గుత్తా జన్మదిన వేడుకలు

**చిట్యాల, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:**



శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాలలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు.మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు అమిత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్‌కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లింగస్వామి, పార్టీ నాయకులు జడల ఆదిమల్ల యాదవ్, మెండే సైదులు, పొన్నం లక్ష్మయ్య, కల్లూరు మల్లారెడ్డి, మర్ల రామిరెడ్డి, పల్లపు బుద్దుడు, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, కర్నాటి ఉప్పల్‌రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తేరటుపల్లి హనుమంతు, రంగ వెంకన్న తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప

**కేతేపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన రెమడాల సర్వయ్య లలితమ్మ కుమార్తె శ్రావణి వివాహ ప్రధాన కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేమలు వీరేశం సతీమణి వేముల పుష్పక్క హాజరై కాబోయే నూతన వధూవరలని ఆశీర్వదించి 20వేలు ఆర్థిక కానుకగా అందజేశారు.

# శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి 70వ జన్మదిన వేడుకలు



నాగార్జునసాగర్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త: జన హృదయ నేత సుదీర్ఘ రాజకీయ, అనుభవజ్ఞుడు, అందరి మిత్రుడు, ఎంత ఎదిగిన ఒదిగి ఉండే స్థితి ప్రజ్ఞుడు, ఎళ్ళవేళలా అభివృద్ధికై పోరాడే సంఘ హితుడు తెలంగాణ శాసన మండలి చైర్మన్, మాజీ ఎంపి గుత్తా సుఖేందర్‌రెడ్డి 70వ జన్మదిన వేడుకలు నాగార్జునసాగర్ హిల్‌కాలనీ, ఆయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, నందికొండ పట్టణ ప్రధాన కార్యదర్శి భూష రాజుల కృష్ణయ్య, కట్టెబోయిన చంద్రయ్య యాదవ్, ఊర శ్రీనివాస్, మాధవి, విజయ, వెంకటయాదవ్, హమ్మద్, నాగు నాయక్, సాగర్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ వార్త

# ఘనంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త: రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం నల్లగొండ పట్టణంలోని సుఖేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి నేతృత్వంలో కేక్‌కట్ చేసి రక్తదాన శిబిరం నిర్వహించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి హాజరై కేక్‌కట్ చేసి రక్తదాన శిబిరమును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో జీవించాలని దేవుని వేడుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయంగా మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, ఎంపిపి కరీం పాష, జెడ్పిటిసి కనగల్ చిట్ల వెంకటేశంగౌడ్, కౌన్సిలర్ యమా కవిత దయాకర్, అయితగాని స్వామిగౌడ్, హరికృష్ణ, వెంకటేశ్వర్‌రావు, గోపాల్‌రెడ్డి, మైనార్టీ లీడర్ అనిస్ ముక్తదర్, హన్ను, పిఏసిఎస్ చైర్మన్ వంగాల సహదేవ్‌రెడ్డి, నాగరత్నం రాజు, దోటి శ్రీనివాస్, ఎక్స్ ఎంపిపి ధైద రజిత వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు మాలే శరణ్యరెడ్డి, పాదూరి ఇంద్రసేనరెడ్డి, దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ నర్సిరెడ్డి, శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, చిలకరాజు శ్రీనివాస్, సర్పంచ్ మొయిజ్, వలిశెట్టి మల్లయ్య, సైదులు, గుత్తా ఆత్మీయ అభిమానులు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తల హాజరై జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## కస్తూరిబా గాంధీ, మోడల్ స్కూల్‌లను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్



తుర్కపల్లి ప్రభాతవార్త: తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయం, మోడల్ స్కూల్‌ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్‌లోని మధ్యాహ్న భోజనం వంటశాలను పరిశీలించి పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు. కస్తూరిబా విద్యాలయంలో కిచెన్, స్టోర్ రూమ్ పరిశీలించారు. మెమో ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణుల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మధు ప్రకాష్, కస్తూరిబా ఏవో అనిత పాల్గొన్నారు.

# రఘువీర్‌రెడ్డికి నల్లగొండ ఎంపి టికెట్ కోరుతూ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి దరఖాస్తు



నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త: 2024 పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మాజీ మంత్రి మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డి తన సోదరులు రఘువీర్‌రెడ్డికి నల్లగొండ ఎంపి టికెట్ కోసం దరఖస్తు చేశారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాన్ని అమలుచేస్తుంది. ముందుగా రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంట్ స్థానాలకు గాను హైద్రాబాద్‌లో గాంధీ భవన్‌లో అశావాహుల నుంచి అప్లికేషన్‌లను స్వీకరిస్తున్నారు. కాగా పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాలోని ఆశావాహులు ఎంపి టికెట్ కోసం అప్లికేషన్‌ను సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సైదయ్యాబాబు, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్

2 గంటలకు పంచాయితీరాజ్ మంత్రి సీతక్క కాన్ఫరెన్స్



హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : నేడు హుజూర్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని విభాగాల పంచాయితీరాజ్ అధికారులకు పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క 2గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహిస్తు న్నట్లు ఎంపిడివో పి.లావణ్య తెలిపారు. పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తా నియా ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారని ఆమె తెలిపారు. మండలంలోని ఎంపివో, పిఆర్ ఎంఈవో, మిషన్ భగీరథ ఏఈ, ఈజీఎస్ ఏపివో, సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్, పంచాయితీరాజ్ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తప్పనిసరిగా పాల్గొనాలని ఆమె తెలిపారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు కొరకు మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కొరుకు ఏర్పాటు చేసిన సన్నహాక సమావేశంలో ముఖ్యఅతిధిగా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మోటకొండూర్ మండల అధ్యక్షులు బొట్ల యాదగిరి, పాపట్ల నరహరి, వివిధ మండలాల విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించాలని టీజీవీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్త అఖిల్‌గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేసిందన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# 16న జరిగే దేశవ్యాపత సమ్మెను జయప్రదం చేయాలి : రణపంగ కృష్ణ



పెన్ పహాడ్, 2ఫిబ్రవరి, ప్రభాతవార్త:ఈ నెల 16న సిఐటియు ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం లింగాల గ్రామంలో జరిగిన హమాలి ,బిల్డింగ్ వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తైనా రైతాంగ ,కార్మికవర్గం ప్రజా సమస్యలను పరిష్కరించడంలేదని, ప్రభుత్వ రంగ సంస్థలలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ పరం చేస్తుందని,అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలు తెగనమ్ముతోందని ఆరోపించారు. రైతులు, కార్మికులు ఎంతో పోరాడి సాధించుకున్న రైతాంగ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికి సమ్మె హక్కులను కాలరాస్తుందని, పిఎఫ్,ఈఎస్ఐ లేబర్ బోర్డులలో నిర్వీర్యం చేస్తూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని అన్నారు. బిజెపి చేస్తున్నటువంటి కార్మిక చట్టాలకు వ్యతిరేకండా కార్మిక ,కర్షక, అంగన్వాడీ, మద్యాహ్న భోజన కార్మికులు, వివిద రంగాలలో పని చేస్తున్న కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిరాములు, సోమయ్య, వెంకన్న, కోటయ్య, రామంజి,పుల్లయ్య, సైదులు, తిరుపతయ్య, నాగయ్య, సైదులు, రమేష్, రాములు, వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారిత వీర్యం ద్వారా మొదటి ఆడ దూడ జననం

## -పరిశీలించిన జిల్లా అధికారి

రాజాపేట ప్రభాతవార్త:

లింగ నిర్ధారిత వీర్యం ద్వారా వేగంగా పశుసంతతిని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో మొదటి ఆడ దూడ జన్మించింది. పశు వైద్యాధికారి చంద్రారెడ్డి వివరాలు చెప్పారు. గత సంవత్సరం మే నెలలో జిల్ల పశుగణాభివృద్ధి సంఘం ద్వారా ప్రభుత్వపరంగా కృత్రిమ గర్భాధారణలో లింగ నిర్ధారిత వీర్యం పాడి రైతుల పాడి పశువులకు అందుబాటులోకి తెచ్చి శ్రద్ధ ఉన్న పాడి రైతుల పశువులకు ఇప్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా టీఎస్ఎల్, డిఏడిఎల్డిఏ ద్వారా సబ్సిడీపై ఇట్టి వీర్యం అందుబాటులోకి తెచ్చి వాడ ఇ పశువుల సంఖ్యను వేగంగా అభివృద్ధి చేయుటకు సంకల్పించినట్లు చెప్పారు. రూ.475 బదులు రూ.250లకు రైతులకు అందుబాటులో తెచ్చినట్లు చెప్పారు. టీఎస్ ఎల్డీఏ ద్వారా 4246 లింగ నిర్ధారిత వీర్యం డోసులు ఇప్పటివరకు అందించినట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 874 డోసులు యాదాద్రి కృత్రిమ గర్భాధారణ ద్వారా ఇచ్చినట్లు, ఇందులో 489 డోసులు యాదాద్రి జిల్లాలో ఇప్పించినట్లు చెప్పారు. జన్మించిన మొదటి దూడను పరిశీలించినట్లు తెలిపారు. పాడి రైతులకు ప్రదర్శించినట్లు చెప్పారు. రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారి వి.కృష్ణముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.



జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇట్టి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ మంజువాణి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి భాస్కర్ కార్యక్రమాల్ని నిర్వహించారు. రైతులు మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్, ఉపేందర్, మహిపాల్ రెడ్డి, మధుసూదన్, మెందు వెంకటరెడ్డి, గోపాలమిత్ర సూపర్వైజర్ భానుచందర్, గోపాలమిత్రలు బాలకిషన్, రామచందర్, శ్రీశైలం, మహేష్, పరశురాం, శ్రవణ్ సిబ్బంది ఉన్నారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ భేష్ డొంకెన రాజు గౌడ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆత్మ నిర్భర బడ్జెట్ అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ బేష్ అని, దేశ ఆర్థిక పురోభివృద్ధి కోసం సంకల్పించిన వికసిత భారత్‌కు మూల స్థంబాలైన రైతుల, మహిళలు, యువత, పేద ప్రజలను ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా తీసుకెళ్తుందని, దేశంలో గత 10 సంవత్సరాలలో పేదరికం అంచున ఉన్న కుటుంబాలను 15 శాతం దిగువగా తీసుకెళ్ళి 125 కోట్ల భారతీయులను ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, 2047 కల్లా ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరించాడని, ఈ బడ్జెట్ నిర్మాణాత్మకంగా పనిచేస్తుందని, అవసరమైన ఉచితాలు పక్కకుపెట్టి ప్రజలు ఆర్థిక పరిపుష్టి పొందడానికి ఉపయోగపడుతుందని అన్నారు.

## ధూప, దీప నైవేద్యానికి బిజ్జాల నగేష్ స్వాతి దంపతుల విరాళం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామివారికి రఘునాదపురం మణికంఠ కిరాణం జనరల్ స్టోర్ యజమాని బిజ్జాల నగేష్ స్వాతి దంపతులు శ్రీ స్వామివారి ధూప దీప నైవేద్యం ఫిక్స్ డిపాజిట్‌కి ఆయన పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రూ.11,116 ఆలయంలో శ్రీ స్వామివారికి సమర్పణ చేసారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సమక్షంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా నాగేష్ దంపతులను ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్ చార్యులు ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వైస్ చైర్మన్ నాగేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నాగేష్ స్వాతి దంపతులను శ్రీ స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ కరపత్రాల ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం కురారం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈనెల 16వ తేదీ భారత్ బంద్‌కు మద్దతుగా కరపత్రం ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై నరేంద్ర మోడీ తక్షణమే రైతులపై పెట్టిన అక్రమ కేసులను నల్ల చట్టాలను రద్దు చేస్తానని పార్లమెంట్‌లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, అన్ని కార్మిక సంఘాల తోటి రైతు సంఘాలతోటి విద్యార్థి యువజన మహిళ అందరూ కలిసి భారత్ బంద్ విజయవంతం చేయాలని, దేశవ్యాప్తంగా ఈ ఉద్యమం విజయవంతం చేయాలన్నారు.



## బెజుగం రాజేశ్వర్ గుప్తాకు ప్రశంసల వెల్లువ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా 5 సంవత్సరాల కాలం పాటు కొనసాగిన బెజుగం రాజేశ్వర్ గుప్తాను పలువురు అభినందిస్తూ ప్రశంసించారు. శుక్రవారం రాజాపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలకవర్గం వీడ్కోలు అభినందన సమావేశంలో పాల్గొన్న పలువురు ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్‌ను ప్రశంసల్లో ముంచెత్తారు. అభివృద్ధిలో సమస్యల పరిష్కారంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు, దాతృత్వం, బహుమతుల ప్రధానం, విద్యార్థులకు ప్రోత్సాహం, కరోనా సమయంలో ప్రజలకు సేవాదాతృత్వాన్ని అందించడం లాంటి కార్యక్రమాలను అందించడంతోపాటు పాఠశాలల్లో తాగునీటి సమస్య పరిష్కారం పాఠశాలలో అభివృద్ధి పనులకు సహకారం అంగన్వాడీ ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగుల పాఠశాలల్లో పిల్లలకి ప్రోత్సాహకంగా బహుమతులు ఇవ్వడం లాంటి అనేక కార్యక్రమాలను బెజుగం రాజేశ్వర్ గుప్తా చేపట్టారని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు బెజుగం రాజేశ్వర్‌ను శాలువా, పూలామాల, జ్ఞాపికలతో సత్కరించారు.

## రాజాపేలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసి పదవి విరమణ పొందుతున్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గౌటే లక్ష్మణ్, కాలే సుమలత, రామ్ గొల్ల శ్రీనివాస్, పెద్దొల్ల ప్రభాకర్, కాలే ఉప్పలయ్య, కాగల భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ టికెట్ కేటాయించాలని చల్ల తేజ నామినేషన్ దరఖాస్తు

తుర్కపల్లి ప్రభాతవార్త:



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గానికి ఎంపిగా తనకు టికెట్ కేటాయించాలని చల్ల తేజ కాంగ్రెస్ పార్టీ నామినేషన్ దరఖాస్తును సమర్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంటు పరిధిలో ఉన్న నియోజకవర్గాల్లో అన్ని నియోజకవర్గాల వారు తనకు కాంగ్రెస్ టికెట్ ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నారని, నల్లగొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి బ్రదర్స్, ఉత్తమ కుమార్ రెడ్డి, జానా రెడ్డి, దామోదర్, రెడ్డి ఆశీస్సులతో భువనగిరి పార్లమెంట్ టికెట్ తనకే వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబండ వర్గాల ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలతో ముందుకెళ్తుందని, గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన బీసీగా గుర్తించి టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజాపేట ప్రత్యేక అధికారి దినకర్‌కు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా నియమితులైన దినకర్‌ను శుక్రవారం పలువురు శాలువాతో సత్కరించారు. ఊట్కూరి అశోక్ గౌడ్, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాసులు, జన్నె సిద్దులు, శంకర్, బీరప్పలు ఉన్నారు.

# సమాజ అభివృద్ధి కొరకు ప్రజలు చైతన్యవంతులు కావాలి

### -సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సమాజ అభివృద్ధి కొరకు ప్రజలు చైతన్యవంతులు కావాలని షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం 2024 డైరీ, క్యాలెండర్‌ను సంఘం ప్రధానకార్యదర్శి కొత్తపల్లి బాబురావు, కోశాధికారి బూరుగు జ్ఞానప్రకాష్, కవి గాయకులు, ఉపాధ్యాయులు రావిరాల అంజయ్యలతో కలిసి మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో అవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి శ్రీరాములు, పేరపాక కృష్ణ, వల్లంపట్ల మధుబాబు, బిక్షం, రామచంద్రయ్య, శ్రీనివాస్, జెట్టి దాస్, బాలరాజు, విద్యుత్ ఉద్యోగులు తోట వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాస్‌రావు,



రవీందర్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, విజయ్‌శేఖర్, సురేష్, భాస్కర్, గుడిపాటి కిరణ్, సిఎస్‌సి కిరణ్, ఏర్పుల వెంకన్న, సైదులు, తిరుపతయ్య, తుండు నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు, స్వీట్లు పంపిణీ చేశారు. అదే విధంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్వర్యంలో అయన నివాసంలో సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మోసిన్‌అలీ, వీరకోటిరెడ్డి, ఎంపిపి హాతిరాం,జడ్‌పిటిసి లలిత, మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, బాబయ్య, పెద్ది శ్రీనివాస్, పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు మల్గం రమేష్, ఉదయ్‌భాస్కర్, సలీం, డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు అమృత సత్యం, గోవింద్‌రెడ్డి, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, పత్తిపాటి నవాబ్, అయోధ్య, భీమ్లానాయక్, అంజన్‌రాజు, సంజయ్, వినయ్, నాగరాజు, మహేష్, వెంకన్నతదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మాజీ సర్పంచ్ చలికంటి యాదగిరి, చింతల వెంకటయ్య, కంచుగంట్ల లింగయ్యయాదవ్‌లు శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అదే






విధంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా హైద్రాబాద్‌లోని అయన నివాసంలో డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్‌ముదిరాజ్, బొడ్డు గోపాల్‌గౌడ్‌తో కలిసి పుష్పగుచ్చం అందజేసినట్లు బిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ తెలిపారు. అయన వెంట శివనాయక్, బిట్టులున్నారు.

## మాజీ సర్పంచ్ మాధవి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

గుండాల ప్రభాతవార్త:



సీతారాంపురం గ్రామ మాజీ సర్పంచహ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి, ప్రముఖ విలేకరి మలిపెద్ది ప్రభాకర్ రెడ్డిలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. ఇటీవల ప్రభాకర్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి అనారోగ్యంతో మరణించారు. దీంతో భిక్షమయ్య గౌడ్ శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే అదే గ్రామంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వల్లందాస్ యాదయ్యను భిక్షమయ్య గౌడ్ పరమర్శించారు. వారి వెంట జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, నాయకులు దార సైదులు, బబ్బూరి సుధాకర్, శోభన్ బాబు, రంగారెడ్డి, రమేష్, చలపతిరావు, కాశయ్య, కూరెళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధిహామీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆత్మకూరు మండల కేంద్రం కట్ట మైసమ్మ దేవాలయం వద్ద ఉపాధి హామీ కూలీలు, ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బడుగు, బలహీన వర్గాలను ఆదుకొనే లక్ష్యంతో ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నేడు గ్రామాభివృద్ధి, సంక్షేమంలో భాగస్వామ్యంక కావడం, ఉపాధి హామీ పథకం 19వ వసంతంలో అడుగుపెట్టడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిరంజన్ వలీ, ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలయ్యకు ఘనసన్మానం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

శుక్రవారం కూరెళ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్‌గా గత పది సంవత్సరాల నుండి కూరెళ్ళ గ్రామ ప్రజలకు సేవలు అందించిన భాషబోయిన ఉప్పలయ్య పదవి విరమణ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కూరెళ్ళ గ్రామ శాఖ ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉప్పలయ్య మాట్లాడుతూ.. నన్ను 10 సంవత్సరాలు సర్పంచిగా ఎన్నుకొని నా మీద ఉంచిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి శుక్రవారం పదవి విరమణ చేసిన కూడా ఈ సర్పంచి పదవి లేకున్నా, నా విరమణ అనేది సర్పంచిగా మాత్రమే అని, నిరంతరం అన్ని వేళలా సదా కూరెళ్ళ గ్రామాభివృద్ధికి పాటు పడతానని, ఎప్పుడైనా మీ వెన్నంటి ఉంటానని భావోద్వేగంతో కూడిన మాటలు అన్నారు. పాలకవర్గాన్ని శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు ఎరుకల స్వామి, గ్రామ శాఖ సెక్రెటరీ జనరల్ గడ్డం అశోక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రమేష్, రైతుబంధు సమితి కోఆర్డినేర్ కొత్తోజు యశ్వంత్ కువ వార్, గణేష్, మండల విద్యార్థి విభాగం కార్యదర్శి కూరేళ్ల మణ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య పాండు, యాద మల్లయ్య, మో దిరెడ్డి, మోతే సదానంద రెడ్డి, నరేష్, హనుమంతుల కుమార్, శంకరయ్య, సురేష్, నవీన్ పాల్గొన్నారు.




## సర్వీస్ నెంబర్‌కు మొబైల్ నెంబర్ లింక్ చేసుకోవాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మిర్యాలగూడ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సర్వీస్‌నెంబర్‌కు మొబైల్‌నెంబర్ లింక్ చేసుకోవాలని మిర్యాలగూడ విద్యుత్ డిఈఈ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం అయన మాట్లాడుతూ వినియోగదారులకు విద్యుత్ బిల్లు ఎప్పటికప్పుడు మెసేజ్ వస్తుందని, ఎప్పుడైనా విద్యుత్ సరఫరాలో సమస్య వచ్చినట్లయితే, మరమ్మతుల సమయంలో విద్యుత్ కోత వేళలు తదితర సమాచారం వినియోగదారుల ఫోన్‌నెంబర్‌కు నెంబర్‌కు మేసేజ్ ద్వారా ముందుస్తు సమాచారం తెలియజేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ బిల్లు, చెల్లించాల్సిన గడువు తేదీ, చెల్లించిన వెంటనే ఫోన్‌కు మెసేజ్ వస్తుందన్నారు.

## బీరప్ప గొర్రెల పెంపకదారుల నూతన కమిటీ ఎన్నిక

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మండల కేంద్రం మందనపల్లి గ్రామంలో ఎన్నికల అధికారి ఎం.శ్రీనివాస్ చారి పర్యవేక్షణలో శుక్రవారం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. నూతన అధ్యక్షులుగా కడకంచి శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా నోముల బిక్షపతి, డైరెక్టర్లుగా కడకంచి రాజు, కడకంచి కృష్ణ, కడకంచి బీరయ్య, కడకంచి సాయి మల్లయ్య, కడకంచి సోమయ్య, నోముల నర్సమ్మ, నోముల యాదమ్మ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## పోరుగర్జనను విజయవంతం చేయాలి

ఆలేరు ప్రభాతవార్త:



ఈనెల 29 ఇందిరా పార్కులో జరిగే పోరు గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆలేరు నియోజకవర్గం కో ఇన్చార్జ్ గ్యాదపాక మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలేరు మండల కేంద్రం కొల్లూరు గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కరపత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పరిశుద్ధ కార్మికులను పర్మనెంట్ చేయాలని, డప్పు చెప్పు వృత్తి దారులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ గ్యాదపాక రమేష్, గ్యాదపాక మధ, యాదగిరి, శివ, పట్టేగూడెపు సుగుణ, కళ్యాణి, కవిత, అండాలు, దావీద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు(ఎం) మండలం కోరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిన్నం బుచ్చయ్య అనారోగ్యంతో పరమపదించారు. వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, కురుమ సంఘం మాజీ అధ్యక్షులు చిన్నం ఇస్తారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు హెల్త్ రిపోర్ట్‌ల అందజేత

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని కార్మికులకు ఇటీవల టౌన్‌హాల్‌లో హెల్త్ క్యాంప్‌లో నిర్వహించిన మెడికల్ టెస్ట్‌ల రిపోర్ట్‌లను శుక్రవారం హుజూర్‌నగర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్‌కె.సైదా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్‌అలీ లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి ద్వారా సిఎస్‌సి హెల్త్‌కేర్ సిబ్బంది అందించిన వైద్యసేవలు కార్మికు లకు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఉచితంగా అన్నిరకాల మెడికల్ టెస్ట్‌లు చేయించుకున్న కార్మికులకు ఏమైనా జబ్బులు ఉన్నట్లు ఈ వైద్యపరీక్షల ద్వారా తెలిస్తేమెరుగైన చికిత్సతో ఆరోగ్యం కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతి కార్మికుడు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలిలో పేర్లు నమోదు చేసుకొని ఉచిత వెల్ఫేర్ ఐడికార్డు పొంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల



పథకాలు, బీమా సౌకర్య ం పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా 200మంది కార్మికులకు మెడికల్ టెస్ట్ రిపోర్ట్‌లను అందించడంజరిగింది. ఈ కార ్యక్రమంలో భవన నిర్మాణ కార ్మికసంఘ ం ప్రధాన కార్యదర్శి వినాయకరావు, సిఎస్‌సి హెల్త్‌కేర్ సిబ్బంది, భవన నిర్మాణ కార ్మికులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో గోమాత పూజ

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీఆదివరాహలక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని గోపూజ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార ్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు పాల్గొనగా మంత్రిప్రగడ వంశీశరత్, కోట రమేష్, వెలిగిరెడ్డి వినీల్‌రెడ్డి, వేముల వంశీ నరేష్, రామిన శ్రీనివాస్, రామిని శోభన్, ఇమ్మడి రాములు,చిదిరి సాయిబాబా, జూలూరి సదానందం, ఉప్పు శ్రీనివాసరావు తదితరులు గోపూజ నిర ్వహించిన వారిలో ఉన్నారు

## గ్రామపంచాయితీలలో ప్రత్యేక అధికారుల పాలన

**మఠంపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

గ్రామపంచాయితీలలో గ్రామ సర ్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత ్వం శుక్రవారం నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభించింది. గ్రామపంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్లుగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను నియమిస్తూ గెజిట్ విడుదల చేయడంతో అధికారులకు కేటాయించిన గ్రామపంచాయితీలలో ప్రత్యే క అధికారులుగా శుక్రవారం బాధ్యతలు సీ ్వకరించారు. గ్రామపంచాయితీలలో అభివృద్ధి పనులు చేయాలంటే ప్రత్యేక అధికారులతోపాటు గ్రామపంచాయితీ కార్యదర్శి ఇద్దరికీ చెక్ పవర్ కల్పిస్తూ జివో విడుదల చేశారు. స్పెషల్ ఆఫీసర్లను కొంతమందిని రెండు జిపిలకు నియమించారు. మఠంపల్లి మండలంలో 29 జిపిలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. మఠంపల్లి ప్రత్యేక అధికారిగా ఎంపిడివో



జానకిరాములు, చౌటపల్లి, అవిరేణికుంటతండాలకు తహసిల్దార్ ఎల్.మంగ రాథోడ్,ఆయా అధికారులు ఆయా జిపిలలో బాధ్యతలు స్వీకరించి పరిపాలన మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామపంచాయితీల కార్యదర్శులు, గ్రామప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ మండలంలోని పలు గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఆదేశాల మేరకు వారిని నియ మిస్తూ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో తిరిగి కొత్త సర ్పంచ్ పాలకవర ్గం ఎన్నిక జరిగేంతవరకు అన్ని గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన ఇకనుంచి కొనసాగుతుంది. మండలంలోని అమరవరం, లింగగిరి గ్రామాలకు ఎంపిడివో పి.లావణ్య స్పెషల్ ఆఫీసర్‌గా, అంజలీపురం,శ్రీనివాసపురం గ్రామాలకు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈబి.శ్యామల, బూరుగడ్డ, కరక్కాయలగూడెం గ్రామాలకు ఇరిగేషన్ ఏఈ తుమ్మల శ్రీ నివాస్, గోపాలపురం, మర్రిగూడ గ్రామాలకు డిప్యూటి తహసిల్దార్ పోలె కమలాకర్ స్పెషల్ ఆఫీసర్లుగా, అలాగే లక ్కవరం, వేపలసింగారం గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ కొణతం శ్రీనివాసరెడ్డి, సీతారాంపురం గ్రామానికి వ్యవసాయాధికారి ఆర్.స్వప్నలు కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యేంత వరకు స్పెషల్ ఆఫీసర్లుగా కొనసాగనున్నా రు.

## తూర్పాటి రామ్ మురారికి బాలరత్న అంతర్జాతీయ పురస్కారం

### - అభినందించిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తూర్పాటి రామ్ మురారి ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవంబర్ 27వ తేదీ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు- వివిధ రంగస్థల కళాప్రదర్శనల కార్యక్రమంలో పాల్గొని తిరుమలరాయ పాత్రను అద్భుతంగా ప్రదర్శించిఅక ్కడి ఆహుతుల, న్యాయనిర్ణేతల ప్రశంసలు పొంది బాలరత్న- 2023 అంతర్జాతీయ పురస్కారం పొందాడని ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి జయవాణి తెలిపారు. శుక్రవారం అవార్డు పొందిన విద్యార్థి రామ్ మురారిని ఉపాధ్యాయులు అభినందించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మాప్రభుత్వ పాఠశాల విద్యార్థి అంతర్జాతీయ పురస్కారం పొందడం ఆనందంగా ఉందని, విద్యార్థులు విద్యతోపాటు తమకు నచ్చిన కళలు, క్రీడలు, ఇతర అంశాలలో ప్రావీణ్యం సాధించి భవిష్య త్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రభాకర్‌రావు, విజయలక్ష్మి, దీనారా ణి, శైలజ, శేషగిరి, అన్వేష్, వసంతరావు, జనార్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అరుణరాణి, అశోక్, నాగేశ్వరరావు, శ్రీకాంత్, శేఖర్, మున్ని పాల్గొన్నారు.

## ఘనంగా ఎంజి ఎన్ఆర్ఈజిఎస్ వార్షికోత్సవం

**మఠంపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీపథకం 18వ వార్షికోత్సవ వేడుకలను మండలకేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో జానకిరాములు కేక్ కట్ చేసి ఈసందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయడంలో ఉపాధి హామీ సిబ ్బంది పాత్ర కీలకమన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఉపాధి హామీపథకంలో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఏలు సక్రునాయక్, నర్సింహ, బుంగ య్య, సివోలు అర్జున్, రమాదేవి, ఎఫ్ఏలు గోపయ్య, బి.చ్చునాయక్, నాగారావు, బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

## పంటల్లో సస్యరక్షణ యాజమాన్య పద్ధతులు పాటించాలి

**త్రిపురారం,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

పత్తి,వరి,కంది తదితర పంటల్లో సస్యరక్షణతోపాటు యాజమాన్య పద్ధతులు పాటించాలని కంపాసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ శ్రీనివాస్‌రావు అన్నారు శుక్రవారం స్థానిక కెవికెలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో అధిక సాంద్రంత పత్తి సాగుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ ప్రస్తుతం మార్కె ట్‌లో లభిస్తున్న నూతన పత్తి వంగడాలను సాగు చేసి అధిక సాంద్రత పత్తి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధి ంచవ చ్చన్నారు. శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, రాములమ్మలు మాట ్లాడుతూ వరి సాగులో నేల యాజమాన్య పద్ధతులను అవల ంభించడంతోపాటు పత్తి,వరి,కంది పంటలకు సోకే చీడపీడల నివారణకు చేపట్టాల్సిన చర్యలు తెలియజేశారు. వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ లింగయ్య మాట్లాడుతూ పత్తి వరి సాగులో నూతన వంగడాల ఎంపిక



నుండి సాగు, సస్యరక్షణ చర్యలు,చీడపీడల నివారణ తెగుళ్ల నుండి పంటను కాపాడుకోవడం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో తమకు ఎదురవుతున్న పలు సమస్యలపై శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక కెవికెలో పత్తి విత్తే యంత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ సంచాలకులు వెంకట్, రవీందర్, పలువురు వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ఆర్య ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్ హైటెక్ సిటీకి కిసాన్ వ్యవసాయ ప్రదర్శన, వ్యవసాయ సాగులో వినియోగించే యాంత్రీకరణ, పనిముట్లు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సాగయ్యే కూరగాయల పెంపకం, ఇతర సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పల్లవి, సాయి ప్రియ,రైతులు,తదితరులు ఉన్నారు.

## చదువుతోనే అభివృద్ధి: ఎమ్మెల్యే సామేలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



చదువుతోనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివుకుని ఉన్నతంగా ఎదగాలని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు అన్నారు. శుక్రవారం అడ్డగూడూరు పరిధిలోని మంగమ్మగూడెం గురుకుల సంక్షేమ బాలికల పాఠశాలకు నాబార్డ్ నుండి మంజూరైన రూ.కోటి నిర్మించే అదనపు స్నానాల గదులు, మరుగుదొడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పాఠశాలలో మౌలిక వసతులకు తన ప్రత్యేక నిధుల నుంచి రూ.15లక్షలు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎంఆర్ విజయోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, ఎంపీటీసీ భారతమ్మ, ఎంపీడీఓ చంద్రమౌళి, ప్రిన్సిపాల్ రూప, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, ఇటికాల చిరంజీవి, నిమ్మనగోటి జోజి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న చెవిటి వెంకన్న

నాగారం ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ శుక్రవారం గాంధీనగర్‌లో భువనగిరి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈయన గత 30 సంవత్సరాలుగా పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో చేశారు. పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ఆత్మవిశ్వాసాన్ని నింపి పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశారు. ఆయనకు ఎంపీ టికెట్ కేటాయించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాలు ఆశిస్తున్నాయి.

## గ్రామాలకు ప్రత్యేక పాలన అధికారులు

నాగారం ప్రభాతవార్త:

గ్రామాల్లో సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో మండలంలోని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. మండలంలోని 14 గ్రామ పంచాయతీలు ఉండగా శుక్రవారం ప్రత్యేక అధికారులు బాధ్యతలను స్వీకరించారు. వర్ధమానుకోట, పేరబోయినగూడెం గ్రామాలకు ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ వి.బ్రహ్మయ్య, నాగారం, శాంతినగర్ గ్రామాలకు ఎంపీడీఓ జి.శోభారాణి, ఫణిగిరి, మామిడిపల్లి గ్రామాలకు ఎంపీఓ ధార శ్రీనివాస్, ఈటూరు, మాచిరెడ్డిపల్లి గ్రామాలకు పీఆర్ డీఈఈ కొండయ్య, డి.కొత్తపల్లి, నర్సింహులగూడెం గ్రామాలకు డిప్యూటీ తహసిల్దార్ షాహిన్ బేగం, పస్తాల, నాగారం బంగ్లా గ్రామాలకు మండల వ్యవసాయశాఖ అధికారి పి.గణేష్, పసునూర్, లక్ష్మాపురం గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ సిహెచ్.చందనలను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది

## గుంటకంట్ల పిచ్చిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

నాగారం ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నాగారం గ్రామ తొలి సర్పంచ్ గేంటకండ్ల పిచ్చిరెడ్డి ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో కామ్రేడ్ గుంటకండ్ల పిచ్చిరెడ్డి 97వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లకు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పిచ్చిరెడ్డి అని కొనియాడారు. స్వాతంత్రం అనంతరం నాగారం గ్రామ తొలి సర్పంచ్‌గా, నాన్ సమితి అధ్యక్షుడిగా, నల్గొండ జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడిగా, భారత ప్రభుత్వం నియమించిన స్వాతంత్ర సమరయోధుల స్క్రీనింగ్ కమిటీ సభ్యులుగా పనిచేశారని అన్నారు. ప్రజా సమస్యలపై, పెద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి గుంతకంట్ల పిచ్చిరెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, అనంతుల మల్లేశ్వరి, కరుణ కుమారి, బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుగులోతు రాజారాం, గోపగాని రవి, శ్రీకాంత్, కోట రామస్వామి, పాల్వాయి పున్నయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులు

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ సర్పంచుల పదవికాలం పూర్తికావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు 10 మంది ప్రత్యేక అధికారులను నియమించింది. గుర్రప్పగూడెం, ఇందుగుల గ్రామపంచాయతీలకు తహసిల్దార్ షేక్ జమీరుద్దీన్, బొమ్మకులన, భీమనపల్లి, కాల్వాలపాలెం, గ్రామపంచాయతీలకు నాయబ్ తహసిల్దార్ కోటేశ్వరి, చెరువుపల్లి, దాచారం, నారాయణపురం గ్రామపంచాయతీలకు సూపరిండెంట్ అండాలు, కన్నెకల్, గ్యారకుంటపాలెం, గ్రామ పంచాయతీలకు అంగన్వాడీ సూపర్ వైజర్ నాగమణి, గోపాలపురం, ధర్మపురం, కేశవపురం, మాచనపల్లి, గ్రామపంచాయతీలకు ఎంపిఎస్ఓ దామోదరర్, కుక్కడం, గండ్రవానిగూడెం, గ్రామపంచాయతీలకు ఎంపిఓ రవికుమార్, ఇస్కబావిగూడెం, తోపుచర్ల, సీత్యాతండ గ్రామపంచాయతీలకు నీటిపారుదల శాఖ ఎఈ సాయిరెడ్డి, పాములపాడు, పోరెడ్డిగూడెం, గ్రామపంచాయతీలకు పిఆర్ ఎఈ నరేష్, మాడ్గులపల్లి, కొత్తగూడెం, గ్రామపంచాయతీలకు ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, అభంగపురం, గజలపురం, పూసలపాడు, గ్రామపంచాయతీలకు ఎఈ పాండు, చిరుమర్తి ఆగా మోత్కూర్, గ్రామపంచాయతీలకు మండల వ్యవసాయ అధికారి ధీరవాత్ సైదానాయక్‌లను నియమించారు.

## ఎమ్మెల్యేకు వినతి

తుంగతుర్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



గత ప్రభుత్వంలో మంజూరైన దళితబంధు నిధులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే విడుదల చేసి పేద దళిత కుటుంబాలను ఆదుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ దళితబంధు లబ్ధిదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం దళితబంధు లబ్ధిదారుల సాధన సమితి ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేల్ అడ్డగూడుర్ మంల కేంద్రంలో కలిసి వినతిపత్రం అందజేవారు. ఈ సందర్భంగా మాట్లాడుతు దళితులను దగా చేసిందని అన్నారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన వారిలో కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు సైదులు, మల్లేపాక రాములు, పోలేపాక సోమయ్య, వీరయ్య, పరుశరాములు, మీసాల సోమయ్య, చంటి, పాల్వాయి వెంకన్న, మద్దెల వీరయ్య, పరమేష్, సాయికిరణ్, వెంకటేష్, బొంకూరి సైదులు, నాగయ్య, నర్సయ్య, వెంకన్నతో పాటు వివిధ మండలాల దళితబంధు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



కేంద్రంలోని నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానం నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సల్ల వెంకటయ్య అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లిలో సమ్మెనోటీస్ అందజేశారు. అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె నోటీస్ అందజేసిన వారిలో అమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా రమావత్ జోహార్‌లాల్, రాము సిక్రు, రాందాస్, ఆర్.శంకర్, బిచ్చనాయక్, పకీర, ఆర్ బాల, హేము, ఆర్.సుకన్యనాయక్ తదితరులు ఉన్నారు.

## నూతన బోర్ వేయించిన ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోల్‌ముంతల్ పహాడ్ ఎంపీటీసీ పరిధిలోని కేశ్యతండా గ్రామపంచాయతీలో వేసవికాలం దృష్ట్యా తండావాసులు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎంపీటీసీ రమావత్ రాణిరాజునాయక్ ద్వారా తెలుసుకున్న ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నూతనంగా బోర్ వేపించడం జరిగింది. వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడిని నివారించుటకు గాను పలు గ్రామాలలో, తండాలలో అక్కడి పరిస్థితికి అనుగుణంగా బోర్ ప్రాసెసింగ్ గాని, గతంలో ఉన్న పాయింట్ కొత్త మోటార్ బిగించడం గాని, కొత్త బోర్ వేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రాణిరాజునాయక్, తిరుపతి, దేవు, పాండు, రాంబాబు, శ్రీను, జేమ్లానాయక్, కాళునాయక్, మంగతనాయక్, చందర్, సుధాకర్, బద్దు, బాలు, సక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన వేములపల్లి మండలం బుగ్గబావి గ్రామానికి చెందిన రాచమల్ల చినలింగయ్య యాదవ్-పద్మల కుమారుడు, కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, బిఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుట్టల కృపయ్యతో కలిసి చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




# కనీస మద్దతుధరకు చట్టబద్దత కల్పించాలి

## రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతుధర ప్రకటించి చట్టబద్దత కల్పించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కనీస మద్దతు ధర పెంచుతూవస్తున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ వ్యాఖ్యానించడం బాధాకరం. దాని వల్ల రైతులకు ఒరిగింది ఏమీలేదని స్వామినాధన్ కమీషన్ సిఫారసు ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతుధర ప్రకటించాలన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని, రైతులకు అండగా ఉండాలంటే బడ్జెట్ సమావేశంలో కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతుకౌలుదారుల సంఘం



ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ వ్య.కా.సం.జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ధనుంజయనాయుడు, తెలంగాణ రైతుసంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, కట్టెకోల వెంకన్న పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పిఎంజెఎఫ్ లయన్ కెవి.ప్రసాద్ ఆర్థిక సహాయంతో మున్సిపాల్టీకేంద్రంలోని ప్రధాన వీధివెంట చిరువ్యాపారం, కూరగాయలు,పండ్లు అమ్ముకునేవారికి ఎండబారి నుండి రక్షణకొరకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, కె.వి.ప్రసాద్‌లు మాట్లాడుతూ చిరువ్యాపారులకు గొడుగులు ఎంతో రక్షణనిస్తాయని ఇలాపేదలకు లయన్స్‌క్లబ్ సేవలు అనేక విధాలుగా అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ యడవెల్లి సత్యనారాయణరెడ్డి, ఎంజెఎఫ్ లయన్‌కట్ట శ్రీనివాసరెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు గుండా




సత్యనారాయణ, కర్రి సూర్యనారాయణరెడ్డి, సభ్యులు గంట రంగారెడ్డి, కొణతం ఆదిరెడ్డి, రామకృష్ణ, ఎం.సైదులు, కృష్ణప్రసాద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు జిపి ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓ మహ్మద్ ఇసాక్ హుస్సేన్

మేళ్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువు గ్రామపంచాయితీ కార్యాలయంలో, రేవూరు జిపిలో శుక్రవారం గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓ మహ్మద్ ఇసాక్ హుస్సేన్ బాధ్యతలు తీసుకున్నారు. హేమ్లతండా, వెల్లటూరులో తహసిల్దార్ పోలేని జ్యోతి, కందిబండ, నల్లబండగూడెంలో ఎంపివో కందుల వీరయ్య, రామాపురం,యతిరాజపురంతండాలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వేపలమాదారం, ఎర్రగట్టుతండాలో పంచాయితీరాజ్ ఏఈ కోచూరి రంగరాజు, కప్పలకుంట తండా, రామాంజనేయతండాలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వరికుప్పల వెంకన్న, వెంకటరామాపురం, మంగలికుంటతండాలో పశువైద్యాధికారి డాక్టర్



ఉషారాణి, గ్రామపంచాయితీల ప్రత్యేక అధికారులుగా బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమాలలో గ్రామపంచాయితీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

మేళ్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మాజీ సర్పంచ్‌లకు ఘనమైన రీతిలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మానసభలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. 5 సంవత్సరాల పదవీకాలంలో చేసిన సేవలకు సర్పంచ్‌లను అభినందించారు. పూలమాలలతో, శాలువాలతో ఘనమైన రీతిలో సత్కరించారు. ఈ సన్మాన సభలో జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, ఎంపివో వీరయ్య, మాజీ సర్పంచ్‌లు బేత కల్పన వీరనాగిరెడ్డి, భూక్య పద్మ, సోమనబోయిన సునీత, తుమ్మల అన్నపూ



ర్ణమ్మ, కందుకూరి గురవయ్య, సంద్రపంగు అబ్రహాం, గొట్టెముక్కల సుమలత, బాదావత్ పోరి, ధరావత్ లక్ష్మి, భూక్య భిక్షం, బాణోతులక్ష్మితోపాటు ఎంపిటిసిలు, కార్యదర్శులు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులంతా పాడిగేదెల పెంపకంపట్ల శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలంలోని వేపలమాదారంలో శుక్రవారం మైహోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. ప్రారంభసభలో పశు వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ రైతులంతా పాడి గేదెల పెంపకంపట్ల శ్రద్ధ చూపాలని, అధిక సంఖ్యలో పాడి గేదెలను పెంచి పాల ఉత్పత్తులను పెంచాలని, పాడి గేదెల ద్వారా అధిక మొత్తంలో నిత్య ఆదాయం ఉంటుందని అన్నారు. గేదెలకు, వివిధ పశువులకు, గొర్రెలకు, మేకలకు, పెంపుడు కుక్కలకు ఉచిత వైద్యం, ఉచిత వ్యాక్సిన్, ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో మై హోం ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, ప్రముఖ అడ్వైజర్ జగన్నాధరావు, జి.ఎం.డాక్టర్ శ్రీనివాసరావు, ఏజీఎం శ్రీనివాసరావు, సిద్ధం వెంకటరత్నం, నరేష్, డాక్టర్ రూప్‌కుమార్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కొండలరావు, బాలరాజుతోపాటు ప్రజాప్రతినిధులు, పశువైద్య సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు, గొర్రెల, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయితీలలో బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల మండలంలోని 17 గ్రామపంచాయితీలకుగాను 10మంది అధికారులను నియమించారు. ఒక్కొక్కరికి రెండు గ్రామపంచాయితీలను కేటాయించగా కొంతమంది అధికారులకు ఒక గ్రామపంచాయితీనే కేటాయించగా శుక్రవారం గ్రామపంచాయితీలలో బాధ్యతలు స్వీకరించారు. చిల్లేపల్లి, పులగంబండతండా గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా రాజేశ్వరి (ఇరిగేషన్ ఏఈ), బోడల్‌దిన్న, బూర్గులతండాకు ఎల్.మధు(పంచాయితీరాజ్ ఏఈ), బక్కయ్యగూడెం, మేడారంకు జావిద్ (వ్యవసాయశాఖ ఏఈ), సోమారం స్రవంతి (డిప్యూటి తహసిల్దార్), ఫత్తేపురం, వైకుంఠాపురం గ్రామాలకు అమరేందర్‌రెడ్డి (ఇరిగేషన్ డిఈ), దిర్శిచర్ల శంకరయ్య (ఎంపిడివో), కల్లూరు, ముకుందాపురంకు విజయకుమారి (ఎంపివో), కందులవారిగూడెం విజయనిర్మల (సూపరిండెంట్), పెంచి కల్‌దిన్న సైదులు(తహసిల్దార్), దాచారం, యల్లారం గ్రామపంచాయితీలకు రవినాయక్ (పశువైద్యాధికారి)లను నియమించగా వారు బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామాలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగనున్నాయి.

## రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలి

### - ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఏఐవైఎఫ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువకులకువారి అర్హత మేరకుఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి ఇవ్వాలని, నైపుణ్యం కలిగిన యువతకు స్వయం ఉపాధిపథకం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు పావని, కావేరి, కీర్తన, సాయి, జానీ, అనిల్, వేణు, నరేష్, సాయికుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల జీవనోపాధికి మంజూరు అయిన టెంట్‌హౌస్‌ను ప్రారంభించిన .డిపిఓ

పెన్‌పహాడ్,2ఫిబ్రవరి,ప్రభాతవార్త: పెన్‌పహాడ్ గ్రామానికి చెంది పొదుపు సంఘాలలోని మహిళలకు జీవనోపాధి మెరుగు పరుచుట కోసం టిఆర్‌డిఓ సెర్ప్ ద్వారా టెంట్ హౌస్ యూనిట్ మంజూరుకాగా , జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం అందించిన ఈ టెంట్‌హౌస్ యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెంట్‌హౌస్ యూనిట్ సామాగ్రిని పరిశీలించారు. శుభకార్యాలకు మండల సమైక్య కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. సర్పంచుల పదవీ కాలం ముగిసిందని, గ్రామ పంచాయతీ ప్రత్యే



అధికారుల పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎవో కృష్ణ, సమైక్య సిబ్బంది స్వరూప, శ్రీలత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వార్త

## విద్యార్థుకు స్టీల్ గ్లాసుల పంపిణి

నూతనకల్,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెదనెమిల ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి సామ రాజశేఖర్‌రెడ్డి వారి సోదరుడు రాకేష్ రెడ్డిలు వారి తండ్రి మల్లారెడ్డి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే రాగిజావ త్రాగడానికి విద్యార్థులకు సుమారు 120 స్టీల్ గ్లాసులను శుక్రవారం పంపిణి చేసినట్లు ప్రధానోపాధ్యాయులు డి.శివయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ప్రధానోపాధ్యాయులు శివయ్య, ఉప సర్పంచ్ మధు, ఉపాధ్యాయులు హరికృష్ణచారి, ఉమారాణి, కవిత, ఉప్పయ్య నాయక్, వెంకయ్య, పద్మావతి, మంజుల, శ్రీదేవి,పూర్వ విద్యార్థులు భద్రు, మహేష్, రాము,తదితరులు అభినందించారు పాఠశాల పూర్వ విద్యార్థులు దాతలుగా మారి గ్లాసులు పంపిణి చేయడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్,ఎమ్మెల్సీ రవీందర్‌రావు


మోతె,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిక్కిలినేని సతీష్ కుమార్తె నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో కోదాడ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ , మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్,ఎమ్మెల్సీ రవీందర్‌రావులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. వారి వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## రామానుజపురం గ్రామ సర్పంచ్‌కి వీడ్కోలు సన్మానం

శాలిగౌరారం ప్రభాతవార్త: శాలిగౌరారం మండల రామంజపురం గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసిన సందర్భంగా వారికి వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సేవ చేయడానికి గ్రామానికి అభివృద్ధి చేయడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సామేల్

నూతనకల్,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇమ్మారెడ్డి చొక్కమ్మ, ఐరుగు హుస్సేన్‌లతో పాటు మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బాణాల చంద్రమ్మ,బిక్కి పద్మ, ఉప్పునూతల వెంకన్నలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, నాయకులు కట్ట మల్లారెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, బానాల సుదర్శన్‌రెడ్డి ,బత్తుల నాగమల్లు, బాణాల మల్లారెడ్డి, కూసు వెంకన్న, పెద్దింటి మోహన్‌రెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, పచ్చిపాల వెంకన్న, పాల్వాయి నాగరాజు, బత్తుల వెంకట్ నర్సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## శాలిగౌరారంలో ఉచిత వైద్య శిబిరంను ప్రారంభిస్తున్న బర్రెలక్క

శాలిగౌరారం ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని బర్రె లక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నేబోయిన సుధాకర్ అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ కేబీకే మల్టీ స్పెషాలిస్ట్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను బర్రెలక్క ప్రారంభించారు. ఈ శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బర్రెలక్క గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లలేక పోతున్నారని, అటువంటి వారికి స్వచ్ఛంద సంస్థల వారు ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం రోగులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్ము నగేష్, మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, చిత్తలూరి జీడికల్లు, గూని వెంకటయ్య, పాకాల సతీష్, లోడంగి మహేష్, అన్నేబోయిన అనిల్, ఆకుల శ్రీనివాస్, రంగు బిక్షం గౌడ్, వేముల భరత్, మిర్యాల సాయి, నితిన్ పాల్గొన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

తిరుమలగిరి,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన పాక్స్ డైరెక్టర్ మెరుగు నాగేందర్ మాతృమూర్తి మెరుగు లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృత దేహాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి సందర్శించి,పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజి సర్పంచులు ఇండ్ల జానికి రాములు, ఇంజం రాంరెడ్డి, నాయకులు బందారు ప్రసాద్, రామకృష్ణ,మట్టయ్య, తదితరులు ఉన్నారు.

## ఈసిగా బాధ్యతలు స్వీకరించిన సంద మహేష్

పెన్‌పహాడ్,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం మండల ఇంజనీరింగ్ కన్సల్టెంట్ అధికారిగా సంద మహేష్ శుక్రవారం ఇంచార్జ్ ఎంపిడివో బాణాల శ్రీనివాస్‌నుడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తానని తెలిపారు. గతంలో ఈసిగా విధులు నిర్వహించిన ఏకస్వామి టిఏగా మండలంలోనే విధులు నిర్వహించనున్నారు.

## భగత్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని వేంకేపల్లి గ్రామానికి చెందిన దూదిగాం లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం భగత్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంగా 6500 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పేదవారికి ఆపద సమయంలో తమవంతు సహకారం అందించడం ద్వారా వారికి చేయూతనిచ్చినట్లు అవుతుందని ఇలాంటి పనులు చేయడం ద్వారా మాకు సంతృప్తి కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పవన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సతీష్, సదానందచారి,వెంకటేష్, మహేష్, కృష్ణ, సందీప్, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సన్నాహక సమావేశం విజయవంతం చేయండి

## - మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 6న ఉదయం 11గంటలకు ఎన్టీపీసీలోని లక్ష్మి నరసింహ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ స్థాయి పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. గోదావరి ఖని చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో పార్లమెంట్ సన్నా హక సమావేశాలు నిర్వహించడం జరుగు తుందని, అందులో భాగంగా రామగుండం నియోజక వర్గ స్థాయి పార్లమెంట్ సన్నాహక సమావేశం ఈనెల 6న ఎన్టీపీసీలోని లక్ష్మి నర్సింహ గార్డెన్స్‌లో నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. నియోజక వర్గంలోని గ్రామ, పట్టణ,




డివిజన్ల అధ్యక్షులు, అధికార ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, ఎంపిటిసిలు, జడ్పి టిసి, మహిళా, మైనారిటీ, విద్యార్థి, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సమావేశం విజయవంతానికి కృషి చేయాలని కోరారు. బాధ్యతలలో భాగస్వామ్యం కోసం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించ నున్నామని అన్నారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గత పదేళ్ల పాలనలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధిని సాధించిందని అన్నారు. తన అయిదేళ్ల పదవీ కాలంలో డిఎంఎఫ్‌టి, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, సిఎం ప్లాన్ గ్రాంట్ నిధులతో రామగుండం నియోజక వర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చా నని అన్నారు. తన హయాంలో ప్రారంభించిన రోడ్లు, భవనాలను మళ్లీ ప్రారంభించడం సరికాదని, పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌కు సూచించారు. తన హయాంలో అభివృద్ధి ఏమీ జరగలేదని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంఓల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయా రెడ్డి, బిఆర్ఎస్ కార్పొరేటర్లు పెంట రాజేష్, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు గోపు అయిలయ్య యాదవ్, మెతుకు దేవరాజ్, అచ్చ వేణు, నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జాహెద్ పాసా, చల్లగురుగుల మొగిలి, చల్ల రవీందర్ రెడ్డి, మొహిద్ సన్నీ, నిట్టూరి రాజు, శ్రావణ్, స్వప్న, జడ్సన్ రాజు, తోకల రమేష్, గఫూర్ తదితరులున్నారు.

# ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న చెవిటి వెంకన్న

నాగారం ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ శుక్రవారం గాంధీనగర్‌లో భువనగిరి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈయన గత 30 సంవత్సరాలుగా పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో చేశారు. పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ఆత్మవిశ్వాసాన్ని నింపి పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశారు. ఆయనకు ఎంపీ టికెట్ కేటాయించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాలు ఆశిస్తున్నాయి.

# స్థానికుడైన తనకు ఎంపీ టికెట్ కేటాయించాలి

## - గాంధీ భవన్‌లో పెర్క శ్యాం దరఖాస్తు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట ఎస్సీ నియోజక వర్గం నుంచి స్థానికున్నైన తనకు కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని పెర్క శ్యాం అధిష్టానాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో దరఖాస్తు చేశారు. తను విద్యార్థి దశ నుంచి గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని, అదేవిధంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శిగా 2008 నుంచి 2009 వరకు కొనసాగగా, 2016 నుంచి 2018 వరకు టిపిసిసి సంయుక్త కార్యదర్శిగా, 2019 నుంచి రాష్ట్ర కార్యదర్శిగా, అలాగే రాహుల్ గాంధీ యువసేన రాష్ట్ర అధ్యక్షునిగా, ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన తన అభ్యర్థిత్వానికి పార్లమెంట్ నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి మద్ధతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా ప్రాంత ప్రజల సమస్యల పట్ల అనేక సార్లు పోరాటం చేశానని పెర్క శ్యాం



పేర్కొన్నారు. స్థానికుడైన తనకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# గుంటకంట్ల పిచ్చిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

నాగారం ప్రభాతవార్త:

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నాగారం గ్రామ తొలి సర్పంచ్ గేంటకండ్ల పిచ్చిరెడ్డి ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో కామ్రేడ్ గుంటకండ్ల పిచ్చిరెడ్డి 97వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లకు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పిచ్చిరెడ్డి అని కొనియాడారు. స్వాతంత్రం అనంతరం నాగారం గ్రామ తొలి సర్పంచ్‌గా, నాన్ సమితి అధ్యక్షుడిగా, నల్గొండ జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడిగా, భారత ప్రభుత్వం నియమించిన స్వాతంత్ర సమరయోధుల స్క్రీనింగ్ కమిటీ సభ్యులుగా పనిచేశారని అన్నారు. ప్రజా సమస్యలపై, పెద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి గుంతకంట్ల పిచ్చిరెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, అనంతుల మల్లేశ్వరి, కరుణ కుమారి, బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుగులోతు రాజారాం, గోపగాని రవి, శ్రీకాంత్, కోట రామస్వామి, పాల్వాయి పున్నయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీణాధరిలో 10వ తరగతి పిల్లలకు ఆశీర్వాదం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థు లకు పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఆద్వర్యంలో ఆశీర్వాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీబాష్యం నవ్యకుమార్ విద్యార్థులను వేదమంత్రలతో ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయలను గౌరవించుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా, ఇష్టంగా చదువుకున్నప్పుడే విజయం బానిస అవుతుందని అన్నారు. గురువులను పెద్దలను గౌరవించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల భయాన్ని వీడి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు ఆంజనేయులు, మల్లేశం, చంద్రశేఖర్, మదుసుదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ అధ్యక్షునిగా పడకంటి క్రిష్ణ

చొప్పదండి ప్రభాతవార్త:

మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షునిగా చొప్పదండి పట్టణానికి చెందిన పడకంటి క్రిష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో సమావేశం నిర్వహించగా ముఖ్య అథితిగా జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ ఆద్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా దండె లింగన్న, కటుకం మహేష్, ఉపాధ్యాక్షులుగా సిరిపురం శ్రీనివాస్, సిరిపురం మొండయ్య, సహాయకార్యదర్శులుగా మెలుమురి రమేష్, కోశాధికారిగా దండే మహేష్, సత్సంగ్ ప్రముఖులుగా దూస రాము, పొన్నాల తిరుపతి, మాతృశక్తి ఇంచార్జీగా దండె లావణ్య, సహా ఇంచార్జీగా దూస లావణ్య, జల్దాగీత, దండె జమున, దుర్గవాహిని ఇంచార్జీగా తుమ్మ స్వాతి, తాటికొండ స్వప్న, గోరక్ష ప్రముఖ్‌గా చల్లా అనూష్ తదితరులు నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో మెలుమురి రమేష్, మంచికట్లమల్లేశం, సిరిపురం భాస్కర్, మారంపల్లి నాగభూషణం, జిట్టకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీలో బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు

చందుర్తి, ప్రభాతవార్త.



సర్పంచ్‌ల పదవీ కాలం గురువారంతో ముగియగా, శుక్రవారం ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. చందుర్తి మండలం బండపల్లి, కిష్టంపేట గ్రామాల్లో తహశీల్దార్ శ్రీనివాస్ ప్రత్యేకాధికారి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ దీపాలు, పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పంచాయతీ కార్యదర్శితో ముందుకు వెళ్తామని అన్నారు. అలాగే చందుర్తి, రామన్నపేట గ్రామాల్లో ఎంపిడిఓ రవీందర్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టారు. మిగతా గ్రామాల్లో వ్యవసాయాధికారి, ఎంపిఓ, ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టారు.

# ఛైర్మన్ పలితంపై హైకోర్టు స్టే

## - రాయినిగూడెం పిఏసిఎస్ ఛైర్మన్ అవిశ్వాసంపై హైడ్రామా

## - వైస్ ఛైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం



**గరిడేపల్లి,పిబ్రవరి 2 ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలం రాయినిగూడెం ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై వెలువడే పలితాన్ని ప్రకటించవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు ఎన్నికల అధికారి శ్రీధర్ విలేకరులకు తెలిపారు. శుక్రవారం రాయినిగూడెం పిఏసిఎస్ ఛైర్మన్‌పై పెట్టిన అవిశ్వాస సమావేశం నిర్వహించారు. సమావేశం పూర్తియ్యే సమయానికి హైకోర్టు స్టే ఆర్డర్ కాపీ అందింది. దీంతో సంబంధిత పలితాన్ని ప్రకటించకుండ సంబంధిత అధికారులు వాయిదా వేశారు. ఛైర్మన్‌పై ఆవిశ్వాసానికి సంబంధించిన పలితాన్ని వెల్లడించకుండా, వైస్ ఛైర్మన్ పై అవిశ్వాసం నెగ్గిన విషయాన్ని ప్రకటించారు. హైకోర్టు ఆదేశాల మేరకు తీసుకున్న నిర్ణయాన్ని అధికారులు కార్యాలయం నోటీస్ బోర్డులో పెట్టారు.

**కాంగ్రెస్ శ్రేణుల హడావడి :** రాయినిగూడెం పిఏసిఎస్ ఛైర్మన్‌పై ఆవిశ్వాసం ప్రకటించిన విషయం విదితమే. సహ కార సంఘం పరిధిలో 13మంది డైరక్టర్లు ఉండగా ఒకరు చనిపోయారు. ఉన్న 12మంది డైరక్టర్లలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే సమావేశానికి 9మంది డైరక్టర్లు పాల్గొన్నారు. రాయినిగూడెం సహకార సంఘం కార్యాలయం కీతవారిగూడెంలో ఉంది. దీంతో కీతవారిగూడెంలో ఉన్న సహకారసంఘం కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. సుమారు 20రోజులకు పైగా క్యాంపులో ఉన్న పిఏసిఎస్ డైరక్టర్లు అందరు సమావేశానికి హాజరు కావటంతో అంతా సజావుగా జరుగుతుందని భావించిన కాంగ్రెస్‌పార్టీ శ్రేణులకు ఇంకా కొద్దిసేపట్లో పలితం వెలువడుతుందనే సమయంలో హైకోర్డు ఆదేశాలకు సంబందించిన సమాచారం అందడంతో సంబంధిత అధికారులు ఛైర్మన్‌కు సంబంధించిన పలితాన్ని ప్రకటించకుండా వాయిదా వేశారు. ఈనెల 5వతేది అనంతరం పలితం వెలువడుతుందని ఆయన తెలిపారు.




# పిడిఎస్ బియ్యం బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ)జె.శ్రీనివాస్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసే బియ్యం బహిరంగ మార్కెట్‌లో విక్రయించిన,ఎవరైనా కొన్నా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ డిటిలు,గోదాం ఇంఛార్జిలు,చౌక ధర దుకాణాల డీలర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రేషన్ షాపు ముందు ప్రభుత్వ చౌక ధరల దుకాణం బోర్డ్ కలిగి ఉండాలన్నారు. ప్రతి రేషన్ షాపు డీలరు సమయ పాలన పాటించాలని, రేషన్ షాపును తెరిచి వుంచి రేషన్ బియ్యం సకాలములో రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయాలని ఆదేశించారు.రేషన్ షాపుడీలర్‌లు అందరూ అథరైజేషన్ రెన్యువల్ చేసుకోవాలన్నారు. ఎం.ఎల్.ఎస్.పాయింట్ ఇంఛార్జిలు ప్రతి నెల 10 వ తేదీ లోగా రేషన్ బియ్యం రేషన్ షాపులకు చేరుకునేలా చూడాలని ఆదేశించారు.ఈసమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల సంస్థ డి.యం.నాగేశ్వర రావు పాల్గొన్నారు.



# ఇంచార్జి రేషన్ డీలర్లు ఇంకెన్నాళ్ళు ..

## -పల్లె ప్రజానీకానికి తప్పని ఇక్కట్లు

## -చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



**గుండాల, ప్రభాతవార్త :** రేషన్ డీలర్‌ల నియామకం అంతులేని జాప్యం జరుగుతుండడంతో పల్లె ప్రజానీకం అవస్థలు పాలవుతున్నారు. ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతో వినియోగదారులు రేషన్ సరుకులు పొందడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల ఖాళీ అయిన రేషన్ డీలర్‌ల స్థానంలో నూతన డీలర్‌ల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చి నెలలు గడిచిపోతున్న నియామక ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఇది ఇలా ఉంటే మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నిలువ నీడలేని నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసేందుకు రూకల్పన చేసిన రేషన్ షాపుల్లో ఏళ్ళ తరబడి నుండి ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతోనే కాలం వెళ్ళదీస్తున్నారు. ఇదిలా ఉంటే గత పాలుకుల నిరుపేదలకు అందుబాటులోని కావాల్సినన్ని సరుకులను మార్కెట్ కంటే తక్కువకు రేషన్ డీలర్‌ల పంపిణీ జరిగేది. ప్రస్తుత రేషన్ షాపుల ద్వారా కేవలం రేషన్ బియ్యం మాత్రమే పంపిణీ జరుగుతుంది. ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతో వినియోగదారులకు సకాలంలో రేషన్ బియ్యాన్ని సరఫరా చేయలేకపోతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా గతంలో రేషన్ డీలర్‌లుగా విదులు నిర్వహించి చనిపోయిన సంఘటనలు అనేకమంది ఉన్నాయి. ఇటువంటి సందర్భంలో వారి వారసత్వంగా ఉన్న కుటుంబ సభ్యుల్లో ఒకరికి నియామక పత్రాలు అందజేయాల్సి ఉంది. ఇందుకు 10వ తరగతి ఖచ్చితంగా ఉత్తీర్ణత కావాల్సి ఉండాల్సిందే. గత కొన్ని సంవత్సరాలుగా రేషన్ డీలర్‌ల నిలిచిపోవడంతో ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతోనే అధికారులు నెట్టుకొస్తున్నారు. ఫలితంగా అటు రేషన్ డీలర్లు, ఇటు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది రేషన్ డీలర్‌లు వయోభారం మీద పడి తాము రేషన్ షాపులను నిర్వహించలేవని, స్వచ్ఛందంగా రాజీనామా చేసిన సంఘటనలు సైతం ఉన్నాయి. ఇటువంటి రేషన్ షాపులు సైతం ఇంచార్జ్ డీలర్‌లతోనే కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా పరిపాలన సౌభాగ్యంలో భాగంగా ఆవాస గ్రామాలను, తండాలను నూతన గ్రామపంచాయతీలుగా గుర్తించబడిన ఆవాస గ్రామాల్లో ఇటీవల నూతనంగా 34 రేషన్ షాపులను ఏర్పాటు చేసినా నేటికి రేషన్ డీలర్‌ల నియామకం జరగలేదు. ఫలితంగా పాత రేషన్ డీలర్‌లే నెలలో కొన్ని రోజులు వచ్చి సదరు నూతన గ్రామపంచాయతీలుగా రూపుదిద్దుకున్న గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాల్సిన దుస్థితి నెలకొంది. వాస్తవంగా ఈ గ్రామాల్లో అయితే రేషన్ డీలర్‌ల పోస్టులు ఖాళీ అయితే తక్షణమే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని సివిల్‌సప్లై అధికారులు సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా వివరాలను పంపించడం జరిగింది. ఖాళీ అయిన రేషన్ డీలర్‌ల నియామకానికి ఆర్డీవోలు నోటిఫికేసన్ జారీ చేసి నెలలు గడిచిపోతున్నాయి తప్ప డీలర్‌ల నియామక ప్రక్రియ పూర్తి కాలేదు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో ఖాళీలను భర్తీ చేయకపోతుండడంతో సుమారు 95 రేషన్ షాపులు ఇంచార్జ్ రేషన్ డీలర్‌తోనే సాగుతున్నట్లు తెలుస్తుంది. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా 2,16,942 రేషన్ కార్డులబ్ధిదారులకు బియ్యం జరుగుతుంది. ఇప్పటికైనా రేషన్ డీలర్‌ల నియామకంలో జరుగుతున్న అంతులేని జాప్యాన్ని నివారించి నెలవారీగా సకాలంలో రేషన్ సరుకులను ఏ మేరకు పంపిణీ చేయిస్తారో వేచి చూడాల్సిందే.

# పంచాయతీలకు ప్రత్యేక అధికారులు ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్

**కట్టంగూర్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఉత్తర్వులు జారీచేశారు. గ్రామపంచాయతీల సర్పంచుల పదవీకాలం జనవరి 31వతేదీన ముగియడంతో ఆయా గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రత్యేక అధికారులందరూ గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారిగా వెంటనే బాధ్యతలు స్వీకరించి,సమ్మతి నివేదికలను అందజేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ఈవిషయంలో ఎలాంటి అలసత్వాన్ని వహించొద్దని ఆ ఉత ్తర్వులో పేర్కొన్నారు. కలెక్టర్ ఉత్తర్వులననుసరించి మండల తహశీల్దార్ డొంకెన స్వప్న మండలంలోని ఈదులూరు, నల్లకుంటబోళ్ళ గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా ఉండగా ఎంపిడిఓ పోరెండ్ల సునీత మండలకేంద్రమైన కట్టంగూర్‌కు ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. అదేవిధంగా ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్ మండలంలోని అయిటిపాముల,రామచంద్రాపురంనకు ప్రత్యేక అధికారిగా నియమించారు. పిట్టంపల్లి, భాస్కర్లబావి,ఇస్మాయిల్‌పల్లి గ్రామపంచాతీలకు ప్రత్యేక అధికారిగా బి.శారద, పామన్‌గుండ్ల, ఎరసానిగూడెం పంచాయతీలకు భూక్యానాయక్, దుగినవెల్లి, ముత్యాలమ్మగూడెం పంచాయతీలకు పిఆర్ జెపి మహ్మద్ జమీల్‌అహ్మద్ నియామకం కాగా, పరడ, నారగూడెం పంచాయతీలకు డిప్యూటీ తహశీల్దార్ జె.సుకన్య, కలిమెర, మునుకుంట్ల పంచాయతీలకు రాజశేఖర్‌రెడ్డి, కురుమర్తి,పందెనపల్లి పంచాయతీలకు ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, చెర్వుఅన్నారం, గార్లబాయిగూడెం గ్రామాలకు జె.నవీణ్, బొల్లేపల్లి, మల్లారంనకు ఆర్.యన్.జె.కుమార్‌లను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.

# మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు



**నకిరేకల్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో అధికారంలోకి రావటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు తమ్ముళ్ల కృషి మరవలేనిదని, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిన్న ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోనికి వెల్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించడం ఎంతో అభినందనీయమని టిడిపి నకిరేకల్ నియోకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీ వేరు కాదని ముందు ముందు కూడా కలిసి పనిచేస్తామని వారున్నారు, మంత్రి గారు మా సేవలను గుర్తించి నందుకు వారికీ ధన్యవాదాలు తెలిపారు.

# మునగాల సాగర్ ఎడమ కాల్వలో అరుదైన చేప లభ్యం

**మునగాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



ఇటీవల తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసిన విషయం విధితమే. మునగాల మండల కేంద్రం సాగర్ హెడ్ రెగ్యూలేటర్ దగ్గర ఎడమ కాల్వలో చేపల కోసం వేట సాగిస్తున్న మునగాల మండల కేంద్రానికి చెందిన వత్ససాయి అనిల్‌గౌడ్‌కి శుక్రవారం అరుదైన వింత చేపల లభ్యమైనది. ఈ చేపను పరిశీలించగా అరు రెక్కలతో ఉండి, నోరు కింది భాగంలో, గవద కింద కళ్లు, మొప్పలు లేకుండా మొసలి ఆకారంతో ఒళ్లంతా నల్లని మచ్చలతో ఉంది. మునగాల సీనియర్ జంతుశాస్త్ర అధ్యాపకులు గాయం శ్రీనివాస్‌రెడ్డి ఈ చేపను పరిశీలించి ఆసక్తికర విషయాలు చెప్పారు.